మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
ఆదివారం | 19 | మార్చి | 2023 | పేజీలు : 12





## బిజెపి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత

పోలీసులకు కార్యకర్తలు మధ్య తోపులాట...

9 లో

# విజయవంతంగా కంటి వెలుగు

- 40 రోజులు పూర్తి
- ఇప్పటి వరకు 15,88,382 మందికి కంటి స్క్రీనింగ్ నిర్వహణ
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు





**ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో) :**

**అంధత్వ రహిత తెలంగాణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నడుస్తోంది. జిల్లాలోని 15,88,382 మంది జనాభాకు కంటి స్క్రీనింగ్, దృష్టి పరీక్ష నిర్వహించడం, కళ్ళద్దాలను ఉచితంగా అందించడం, తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కంటి వెలుగు రెండో విడతలో భాగంగా జిల్లాలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు లక్ష్యంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పర్యవేక్షణలో సూక్ష్మ కార్యాచరణ ప్రణాళిక చేసి, పకడ్బందీ కార్యాచరణ చేపట్టారు.**

జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 125 డివిజన్/వార్డులు ఉండగా, గ్రామీణంగా 589 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్ని 100 రోజుల్లో కవర్ చేయుటకు 55 కంటి వెలుగు బృందాలు ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఒక వైద్యాధికారి, ఒక ఆప్టోమెట్రిస్ట్ తోపాటు 6 నుండి 8 మంది సహాయక సిబ్బంది 9లో...

## వందనంలో విషాదం

### విద్యుత్‌షాక్‌తో మేకలు కాసే దంపతులు మృతి





**ఖమ్మం మార్చి 18(మనం న్యూస్) : :** చింతకాని మండలంలోని వందనం గ్రామం లో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్‌షాక్‌తో భార్యా భర్త బానోత్ రాములు (60), రంగమ్మలు (55) మృతి చెందారు. వీరు మేకలు, గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నారు. శనివారం 9లో...

# రైతు సేవకు పునరంకితం కావాలి

- సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
- సత్తుపల్లి నియోజకవర్గ ఆత్మ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వనమా వాసు



**సత్తుపల్లి టౌన్, మార్చి 18 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రైతులకు ఓ వరం అని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ రైతుల దశ, దిశ మార్చి కొత్త రూపునిచ్చారు. ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) కమిటీదే. ఆత్మ కమిటీ రైతు సేవకే పునరంకితం కావాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కోరారు. సత్తుపల్లి మండల పరిధిలోని కొత్తూరు రైతు వేదిక వద్ద ఆత్మ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఆత్మ కమిటీ చైర్మన్గా సత్తుపల్లి పట్నానికి చెందిన వనమా వాసు , 24 మంది కమిటీ మెంబర్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. ఆత్మ పథకం రైతులకు అభివృద్ధి, శిక్షణ, నూతన ప్రదర్శన క్షేత్రాలు వంటి కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ రంగం గతంలో ఎటువంటి సంక్షోభంలో ఉందో, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి చెందిందో ప్రతి ఒక్కరు గమనించాలని 9లో...

## శ్రీరామనవమికి వచ్చే భక్తులకు

# అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- కలెక్టర్ అనుదీప్**



**భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్) :** శ్రీరామనవమి మహాపట్టాభిషేకం మహోత్సవాలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేటాయించిన విధులను పక్కడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీరామనవమి, మహా పట్టాభిషేక కార్యక్రమాల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టారులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్ కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు 2500 టికెట్లు విక్రయించి నట్లు చెప్పారు. మహోత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. మహోత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపి వేయించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓ కు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 9లో...



# బాల్యాన్ని దూరం చేయకుండా హార్వెస్ట్‌లో విద్యాబోధన

**టీచర్‌కు కంటెంట్ కంటే ఆటిట్యూడ్ ముఖ్యం**

**ప్రయివేట్ పాఠశాలల స్థాపనకు ప్రభుత్వ పథకం ఉండాలి**

**జాతీయ విద్యా విధానం ద్వారా ఒకటి నుండి 12 వరకు ఒకటే అనుమతి ఉండాలి**

**ప్రతి పాఠశాలలో 5 తరగతి వరకు మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి**

## 'టాక్ విత్ అట్లూరి'తో హార్వెస్ట్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ రవి మారుత్



**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 18(మనం న్యూస్) :** ఒత్తిడి పెంచేలా గాకుండా విద్యార్థులకు వారి బాల్యాన్ని దూరం చేయకుండా విద్యాబోధన చేయాలనే ఉద్దేశంతోనే హార్వెస్ట్ విద్యాసంస్థల్ని ప్రారంభించాం. నాటి నుండి నేటి వరకు ఆ సూత్రంతో ముందుకు పోతూ వస్తున్నామని హార్వెస్ట్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ రవిమారుత్ పేర్కొన్నారు. విద్యాసంస్థల మనుగడ, విద్యారంగంలో వస్తున్న మార్పులు, తల్లిదండ్రుల వైఖరి ఎలా ఉండాలి, ప్రభుత్వాల పాలసీల వల్ల విద్యారంగానికి కలుగుతున్న నష్టాలు తదితర అంశాలపై 'టాక్ విత్ అట్లూరి' కార్యక్రమంలో భాగంగా రవిమారుత్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులోని ముఖ్యాంశాలివే...

**అట్లూరి : విద్యాసంస్థను స్థాపించాలనే ఆలోచనకు ప్రేరేపించిన అంశాలు..., ? వచ్చాక సాధించిన విజయాలేంటి..?**

**రవిమారుత్ :** ప్రయివేట్ విద్యాసంస్థలన్నీ తీవ్రమైన ఒత్తిడి పెట్టే పద్ధతిలోనే చదివిస్తుండడం, విద్యార్థులను బాల్యాన్ని దూరం చేస్తూ ఆటలు, పాటలు, కొంత క్రియేటివీటికి సంబంధించినవేమీ నేర్పకుండా కేవలం అకడమిక్ పుస్తకాల్లో విషయాలను మాత్రమే బోధించడం జరుగుతోంది. ఈ విషయం బాధించి ఇలాంటి విషయాలు చేస్తే బాగుంటుందని కొంత ఫ్రెండ్స్‌తో స్కూల్ పెట్టాలని అనుకున్నాం. అందులో భాగంగానే హార్వెస్ట్ ఉద్భవించింది.

**అట్లూరి : పాఠశాల ప్రారంభంలో తల్లిదండ్రుల దృక్పథానికి, ప్రస్తుతానికి తేడా గమనించారా?**

**రవిమారుత్ :** తల్లిదండ్రులు రెండు రకాలు. కనీసం స్కూల్ లెవల్‌లో పిల్లలను స్వేచ్ఛగా పెంచాలి, క్రియేటివిటి ఉండాలని అనుకునే వాళ్లు ఒక భాగం. కాంపిటిటివ్ ఎగ్జామ్స్‌లో పిల్లవాడు నెగ్గి ఉన్నత స్థాయిలో ఎదగాలని తీవ్రమైన ఒత్తిడిలోనే ఉంచేవారు కొంతమంది. వీరేగాకుండా పిల్లలను ఏదో స్కూల్ పంపడం, వాళ్లను చదవించాలని అనుకుని స్కూల్‌కి పంపడం చేసే వాళ్లు మరికొంతమంది. చదువుపై ప్రత్యేకమైన అభిప్రాయాలున్న తల్లిదండ్రులు 50 శాతం వరకు లేరు. పిల్లలను చదువను పర్యవేక్షించే వారు చాలా తక్కువ మంది. తల్లిదండ్రుల వైఖరిలో మార్పు రావాలి.

**అట్లూరి : ఎలాంటి మార్పు రావాలనుకుంటున్నారు...?**

**రవిమారుత్ :** సామాజికంగా పెళ్లి జరిగే ప్రతి జంట తమ పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి కావల్సిన శిక్షణను సామాజికంగా పొందాలి. నేటి ఒత్తిడి సమాజంలో అందరికీ సంపాదన, కుటుంబ పోషణ భారంగా మారుతున్న దశలో పిల్లలకు తల్లిదండ్రులు టైమ్ ఇవ్వడానికి అవసరమైతే చట్టాలు ఉండాలి. కనీసం రోజులో గంట, గంటన్నర సమయం వెచ్చించేలా తల్లిదండ్రుల్లో ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ జరగాలి. అవసరమైతే చట్టబద్ధంగా ఉండాలి. అప్పుడే మార్పు సాధ్యం.

**అట్లూరి : తరగతి గది ఎలా ఉండాలనుకుంటున్నారు..?**

**రవిమారుత్ :** తరగతి గదిలోనే భావి భారత పౌరుల భవిష్యత్ నిర్దేశించబడుతుందని అంటారు. ఇది కొంచెం పాత ఉదాహరణ. నేడు తరగతి గది అంటే కేవలం స్కూల్‌లో గది మాత్రమే కాదు. ఇవాళ సమాజమే ఒక తరగతి గది. సెల్ ఫోన్, టివి, తల్లిదండ్రులకున్న అసక్తత తదితర అంశాలు పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతున్నాయి. అందుకే పిల్లల పట్ల శ్రద్ధ పెట్టాలి. ఆటలకు ఒక పిరియడ్ ఉండాలి. పిల్లల అభిరుచిని బట్టి వారికి ఆటలు నేర్పించాలి. ఆటల కోసం ఎండలో ఉండడం వల్ల పిల్లలకు కావాల్సిన డి విటమిన్ అందుతుంది. దీని వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతినదు. పిల్లలకు శారీరకమైన శ్రమ లేకుంటే వారు అనారోగ్యపాలవుతారు. ఒక వేళ స్కూల్‌లో ఆటలు ఆడించినప్పుడు పిల్లలకు ఏవైనా దెబ్బలు తగిలితే తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారే తప్ప ఆటల వల్ల కలిగే మేలును గ్రహించడం లేదు. పిల్లల ఫిట్‌నెస్‌పై ఏమాత్రమూ దృష్టి ఉండదు. అందుకే హార్వెస్ట్‌లో ఈ అంశాలపై దృష్టి పెట్టాం. ప్రతి రోజూ ఒక పీరియడ్ పెట్టి పిఇటితో ఆటలు ఆడిస్తున్నాము.

**అట్లూరి : నిపుణులైన ఉపాధ్యాయుల కొరతను ఎలా అధిగమిస్తున్నారు.**

**రవిమారుత్:** బతక లేక బడి పంతులు అనే సామెత కాలంగా ఉంది. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల జీతాలు గణనీయంగా పెరగడంతో అందరూ ప్రభుత్వ టీచర్ల ఉద్యోగాల వైపు వెళ్తున్నారు. దీంతో ప్రయివేట్ సెక్టార్‌లో టీచర్లు దొరకడం సమస్యగా ఉంది. ప్రయివేట్ విద్యాసంస్థల ఇక్కడ శ్రమ దోపిడీ ఉపాధ్యాయుల జీతాల్లోనే ఉంటుంది. జీతాలు తక్కువని ఈ వృత్తిలోకి రావడం లేదు. దీంతో పాటు కరోనా పరిస్థితులు వల్ల చాలా పాఠశాలలు మూతపడడం, చాలా మంది వైదొలగడం వల్ల ఇప్పుడు కొత్తగా ఎవ్వరూ రావడం లేదు. శాలరీలు , వర్కింగ్ కండీషన్లు, ఇతర పనులు లేకుండా చేయడం, వృత్తికి గౌరవాన్ని కల్పించడం ద్వారా నాణ్యమైన వారిని తయారు చేసుకోవచ్చు. మేము మా వద్ద ఉన్న ఉపాధ్యాయులను వృత్తిలో రాణించేలా తయారు చేసుకుంటున్నాం. సమ్మర్‌లో ట్రైనింగ్ వర్క్‌షాపు నిర్వహిస్తున్నాం. మేం ఎక్సీడ్ పుస్తకాలు వాడుతున్నాం. ఇవి కొత్తవాళ్లకైనా బోధన చెప్పేందుకు సలువుగా ఉంటాయి.

**అట్లూరి : నిర్మాణాత్మక పరిశోధన పాఠ్యప్రణాళిక ఉండడం లేదు. హార్వెస్ట్‌లో ఎలా ఉంది..?**

**రవిమారుత్ :** మేధో వలసకు అనేక కారణాలు ఉన్నాయి. ఉన్న వారికి సౌకర్యాలు కల్పించే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవు. బయట దేశాల్లో సౌకర్యాలుండడంతో వలస పోతున్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ స్థాయిలో రిసెర్చ్ ఉండదు. హార్వెస్ట్‌లో విద్యార్థులకు బేసిక్స్ నేర్పుతున్నాం. థింకింగ్ స్కిల్స్, లాజికల్ స్కిల్స్ పెంచుతున్నాం. రీసెర్చ్‌కు స్కోప్ ఉండదు. అలాంటి ప్రాజెక్టు వర్క్స్ ఇస్తున్నాం. లాజికల్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, థాట్ ప్రోవోకింగ్ వ్యవహారాలకు అనేక కార్యక్రమాలు ఉన్నాయి. పాఠాలు చెప్పడం, వినడం ఒక ఎత్తయితే... ఆ స్థాయికి అందుబాటులో ఉండే ఇంటలెక్చువల్ ఆలోచనలకు అవసరమైన ప్రశ్నలు తయారు పెట్టే కార్యక్రమం ఉంది. ఇది డిటెయిల్డ్ అసెస్‌మెంట్. అలాగే అన్ని పాఠశాలల్లో ఉండే నేషనల్ యావరేజీపై కంటే హార్వెస్ట్‌లో ఎక్కువగా ఉంది. ఇంగ్లీష్‌లోనే కొంచెం తక్కువగా ఉంది.

## టాక్ విత్ అట్లూరి

**అట్లూరి : విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య సాన్నిహిత్యం ఎలా ఉండాలి...?**

**రవిమారుత్:** టీచర్ పర్సనాలిటీ, మాడ్యులేషన్, క్లాస్ రూమ్ కంట్రోల్, ఆటిట్యూడ్ పిల్లలను ప్రభావితం చేస్తాయి. టీచర్ వద్ద కంటెంట్ ఎక్కువగా ఉన్నా పైనే చెప్పుకున్నవి లేకుంటే పిల్లలను కంట్రోల్ చేయలేవు. సమాచార విప్లవం ద్వారా పిల్లల చేతిలో అనేక విషయాలు ఉన్నాయి. దీనికి అప్‌డేట్‌గా టీచర్లు ఉండాలి. అలాగే పిల్లలను హింస ప్రవృత్తికి దూరంగా ఉంచాలి. సోషల్ మీడియా ప్రభావం పడకుండా చూడాలి. నేటి సమాజంలో హింసను నిరోధించే విధానాలను ప్రభుత్వం చేపట్టడం లేదు. ప్రతి పాఠశాలలో చైల్డ్ సైకాలిజస్ట్ ఉండాలి. ఆ విధానాన్ని మేం అమలు చేస్తున్నాం.

**అట్లూరి : గతంలో నిరుద్యోగులు పాఠశాలలు నెలకొల్పడంతో నిరుద్యోగ సమస్య కొంత తగ్గింది. ఇప్పుడా పరిస్థితి లేదు. కారణాలేమంటారు..?**

**రవిమారుత్ :** నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి ప్రభుత్వం చేపడుతున్న విధానాలు సరికావు. దేశ భావితరాన్ని నిర్మించడానికి విద్యాలయాలు రావాలి తప్ప కొంతమంది బతుకుదెరువు కోసం కాదు. అందుకే పాఠశాల నెలకొల్పడానికి నిరుద్యోగులకు అనువైన స్థలం ఇవ్వాలి. లోన్లు ఇవ్వాలి. ట్రైనింగ్ ఇవ్వాలి. అప్పుడే మంచి విద్యాలయాలు వస్తాయి. అందుకు ప్రభుత్వ ఓ పథకం పెట్టాలి.

**అట్లూరి : జాతీయ విద్యావిధానం వల్ల పాఠశాల విద్యకు ఎలాంటి మేలు జరుగుతుంది..?**

**రవిమారుత్ :** జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడం లోనూ, అమలుకు పట్టుబట్టడం లోనూ కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాలు వేరే ఉన్నాయి. సాంస్కృతికపరమైన మార్పు సాధించే ఉద్దేశం ఉంది. విద్యార్థులను హిందూత్వ భావజాలం వైపు లాగే ప్రయత్నమూ ఉంది. ఐదో తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలన్నది మంచి అంశం. మాతృభాషలో విద్యాబోధన జరిగితే బేసిక్ నాలెడ్జ్ ఫండమెంటల్ బాగా అర్థమవుతుంది. అలాగే జాతీయ విద్యావిధానంలో ప్రమాదకరమైన అంశం కూడా ఉంది. 9,10,11,12 క్లాసులకు ఒక పర్మిషన్ ఇచ్చినట్లయితే ప్రమాదకరం. చైతన్య, నారాయణ విద్యాసంస్థలు దూసుకొస్తాయి. అలాగాకుండా ఒకటి నుండి 5 వరకు , 6 నుండి 12 వరకు ఒక పర్మిషన్ ఇస్తే కొంచెం ఫర్వాలేదు. అలాగాకుండా 1 నుండి 12 వరకు ఒకే అనుమతి ఇస్తే విద్యాలయాలన్నీ బాగుంటాయి.

**అట్లూరి : హార్వెస్ట్ విజయానికి చేపడుతున్న ప్రత్యేకతలు..?**

**రవిమారుత్ :** జీవితం ఆనందమయంగా ఉండాలి. అందుకోసం పిల్లలను తయారు చేయాలి. శ్రమకు గౌరవం దక్కాలనే విషయాన్ని పిల్లలకు నేర్పుతున్నాం. పిల్లలకు బాల్యాన్ని దూరం చేయడం లేదు. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇక్కడొస్తున్న ఆదాయాన్ని ఇక్కడ సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తున్నాం. మంచి ఫ్యాకల్టీని పెట్టుకున్నాం. గత 22 ఏళ్లుగా ఇక్కడే పని చేస్తున్న ఉపాధ్యాయులు ఉన్నారు. టీచర్లను అడ్మిషన్ల కోసం ఇంటింటికి తిప్పడం లేదు. ఇంక్రిమెంట్లు ఇస్తున్నాం. జీతాలను 1వ తేదీనే ఇస్తున్నాం. కరోనా కాలంలోనూ 24 నెలల పాటు జీతాలు ఇచ్చాం. మార్చి 21న లాక్‌డౌన్ ప్రకటిస్తే 24 నుండి ఆన్‌లైన్ క్లాసులు ప్రారంభించాం. తల్లిదండ్రులను ఇన్‌వాల్వ్‌మెంట్ చేస్తున్నాం. ఇవన్నీ మా విజయంలో పాలుపంచుకున్నాయి.



# ప్రపంచ కబడ్డీ పోటీలకు ఎంపికైన యజ్ఞత రెడ్డిని సన్మానించిన డా. కోట రాంబాబు

**– ప్రోత్సాహక బహుమతిగా 15000 రూపాయలు అందించిన పొంగులేటి శ్రీనన్న అనుచరులు**





**మధిర, మార్చి 18 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం చొప్పాకట్లపాలెం గ్రామానికి చెందిన యరమల శ్రీనివాస్ రెడ్డి, నిర్మల దంపతుల కుమార్తె యజ్ఞతారెడ్డి ప్రపంచ మహిళా కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికైనది. యజ్ఞతారెడ్డిని శుక్రవారం జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి ఘనంగా సన్మానించారు. మండలంలో ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు 15000/- రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ ప్రపంచ మహిళా కబడ్డీ పోటీలకు మారుమూల గ్రామం అయినటువంటి చొప్పకట్లపాలెం నుండి యజ్ఞతా రెడ్డి ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని, అది ఎర్రుపాలెం మండలానికి గర్వకారణం అని అన్నారు. ఆడపిల్లలు కొంత చదువు వరకు పరిమితం అయిన ఈరోజుల్లో అంతర్జాతీయ క్రీడలకు సైతం ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. తను క్రీడారంగంలో ఇంకా ముందుకు రాణించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ అన్నివిధాలుగా తనకి సపోర్ట్ గా శ్రీనన్న అనుచరులుగా ముందు ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం జడ్పీటీసీ శీలం కవిత , శీలం వెంకట్రామిరెడ్డి , గూడూరు రమణారెడ్డి , సీతరామిరెడ్డి , యర్రగుంట రమేష్ , మాజీ సర్పంచ్ కొండ , వెన్నపూస శ్రీనివాసరెడ్డి , శీలం శ్రీనివాసరెడ్డి , మాధవ్ రెడ్డి , రంగారెడ్డి , రత్నాల రెడ్డి , వెంకట్రామిరెడ్డి , బాబురావు , లింగారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలోకి ఐక్యంగా వామపక్షాలు

**– ఏప్రిల్ 9న వామపక్షాల సంయుక్త సభ**
**– మోడీ హయాం దోపిడిదార్లకు స్వర్ణయుగం**
**– ఎన్నికల్లో త్యాగాలకు సిద్ధంగా లేము**
**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**




**ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో) :** రానున్న ఎన్నికల్లో వామపక్షాలు ఐక్యంగానే ఎన్నికల్లో బరిలోకీ దిగనున్నాయని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. వామపక్షాలు అవగాహనతో ముందుకు సాగుతున్నాయని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిద్దినేనికర్ణకుమార్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ సి.పి.ఐ, సి.పిఎం లు రానున్న ఎన్నికల్లో కలిసిపోటీ చేస్తాయని పార్టీల మధ్య మరింత ఐక్యతను పెంపొందించేందుకు ఏప్రిల్ 9వ తేదీన నాయకత్వ స్థాయిలో సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కూనంనేని తెలిపారు. హైదరాబాదులో జరిగే ఈసమావేశానికి సి.పి.ఐ, సి.పి.ఎం జాతీయప్రధాన కార్యదర్శులు డి.రాజ, సీతారామ ఏచూరితోపాటు డాక్టర్ కె.నారాయణ, బి.వి.రాఘువులు తదితరులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో మతోన్మాధ శక్తులను ఓడించేందుకు కమ్యూనిస్టులుగా సిద్ధంగా ఉన్నామని మీరు త్యాగం చేయడండి మేము పోటీచేస్తామంటే తలూపడానికి సిద్ధంగా లేమని ఎన్నికల్లో త్యాగాలు చేసేందుకు సి.పి.ఐ సిద్ధంగా లేదని ఆయన అన్నారు. బలానికి అనుగుణంగా కలిసివచ్చే శక్తులతో కలిసి పోటీ చేస్తామన్నారు. ఎన్నికలకు ముందే ప్రజాస్వామ్యపరిరక్షణ కొరకు బీజేపీ హఠావ్ దేశ్‌కి బచావో పేరుతో రాష్ట్ర వ్యాపితంగా ప్రజా చైతన్య యాత్రలు చేపడుతామని సాంబశివరావు తెలిపారు. 33 జిల్లాలలోను ఈ యాత్రలు కొనసాగుతాయన్నారు. యాత్రల సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందిస్తూ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాను మతోన్మాధ విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. ఎ.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా రాజకీయాలను శ్చితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది డబ్బుతో రాజకీయాలను శాసించాలని ప్రయత్నం చేస్తున్నారని వీరిపట్ల అప్రమతత్తత అవసరమన్నారు. గ్రామ మండల స్థాయిలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్రసమితిసభ్యులు జమ్ములజితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె.జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తిగోవిందరావు లు పాల్గొన్నారు.

# ప్రాణం ఖరీదు రెండు లక్షలా.. !

**– మహిళ మరణానికి ఎవరు బాధ్యత వహిస్తారు**
**– భద్రాచలంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో థైరాయిడ్ ఆపరేషన్ వికటించి ఒక గిరిజన మహిళ మృతి చెందింది.**

**భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్ ) :** వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆరోగ్యంగా వున్న మహిళ మృతి చెందిందని గిరిజన మహిళ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే అశ్వాపురం మండలం మామిళ్ళ పల్లికి చెందిన మడకం గంగమ్మ (35) కు గొంతు పక్కన గడ్డ అవడంతో ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా వున్న ఆసుపత్రిలో చూపించారు. టాబ్లెట్లు ఇవ్వాలని మహిళ కుటుంబ సభ్యులు కోరగా, ఆపరేషన్ చేయలని లేకపోతే ప్రమాదమని వైద్యులు తెలిపారు. ముందుగా కొంత నగదును కట్టించుకొని, శనివారం నాడు ఉదయం ఆపరేషన్ చేసి గుండె పోటుతో మృతి చెందిందని వైద్యులు చెప్పారు. ఆరోగ్యంగా తిరిగే ఈమెకు గతంలో ఎలాంటి జబ్బులు లేవని, గొంతు పక్కన చిన్న గడ్డ ఉందని వైద్యులను ఆశ్రయించగా ఆపరేషన్ చేయాలని చెప్పారని, ఆపరేషన్ చేసి చనిపోయిన బాడీ అప్పగించారని ఆవేదన చెందుతున్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే ఆపరేషన్ చేస్తున్న సమయంలో మత్తు ఎక్కువ ఇవ్వడం ఆపరేషన్ చేయడం రాక పోవడం వల్ల మృతి చెందిందని ఆందోళన చేస్తున్నారు. భద్రాచలంలో ఈ మధ్య కొత్త కొత్త ప్రైవేట్ ఆస్పత్రిలు పెడుతూ వచ్చి రాని వైద్యం చేస్తూ, గిరిజన పేదల వద్ద వేలకు వేలు లక్షలు వసూలు చేస్తూ వారి ప్రాణాలు బలి తీసుకుంటున్నారని ఆవేదన చెందుతున్నారు.



# శ్రీరామనవమి కళ్యాణానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన దేవస్థానం ఈఓ



**భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్) :** ఈనెల 30,31 వ తారీకులలో భద్రాచలం పుణ్యక్షేత్రంలో జరగబోవు భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకకు, పట్టాభిషేక వేడుకకు హాజరు కావాల్సిందిగా భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ను మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.

# జాతీయ స్థాయి టాలెంట్ టెస్టు పోటీలలో రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థిని ప్రతిభ



**ఖమ్మం, మార్చి 18 (మనం న్యూస్) :** ఇండియన్ బ్రిలియంట్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు జాతీయ స్థాయిలో వివిధ అంశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులలో భాగంగా నేషనల్ జనరల్ నాలెడ్జి ఒలంపియాడ్ పరీక్షలో జిల్లా 1 వ ర్యాంకు సాధించిన గుర్రం జస్విత ఎనిమిదవ తరగతి ఫౌండేషన్ చదువుతున్న రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ వి.డి.ఓస్ కాలని విద్యార్థినిని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ డైరెక్టర్ నీలిమా మొమెంటో మరియు ప్రశంసా పత్రం బహుకరిస్తూ తమ పాఠశాల విద్యార్థులు వివిధ టాలెంట్ టెస్టు పోటీలలో జాతీయ మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ సంపూర్ణ విద్యా వికాసవంతులు అవుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడుతూ తమ విద్యా సంస్థకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తూ తమ విజ్ఞాన పరీక్ష సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ ముందుకెళ్తున్నారని కొనియాడుతూ విజయం సాధించిన విద్యార్థికి పాఠశాల డైరక్టర్లు శ్రీ ఆర్.వి. నాగేంద్రకుమార్, శ్రీ శ్రీధర్‌రావు పత్యేక అభినందనలు తెలియజేశారు.

# శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న తాటి



**దమ్మపేట, మార్చి 18 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గొర్రె గుట్ట గ్రామంలో లక్ష్మీ నరసింహాస్వామి వారి(8) ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ వారు తాటి వెంకటేశ్వర్లు కు ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అడప కృష్ణారావు , పసుమర్తి రామభద్రం రావు, తాటి పోతురాజు , కాసాని ప్రసాద్ పానుగంటి రాంబాబు మురహరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.. తదనంతరం దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి ధ్వజస్థంభము మరియు బొడ్రాయి,శ్రీ గణపతి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అశ్వారావుపేట ₹అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు జలగం వాసు ,సర్పంచ్ రాజు , తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఆత్మీయ సమ్మేళనం వాయిదా



**భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్) :** ఈ నెల 19న జరగవలసిన భద్రాచలం నియోజకవర్గం పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ సమ్మేళనం వాయిదా పడింది భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సమావేశం తేదీని ఈనెల 25 కు మార్చారు. సుమారు 15 వేలు మంది తో నియోజకవర్గం మొత్తం మీద సమీకరణాలు జరిగాలని శ్రేణులు భావిస్తున్నాయి.

# సారూ... ఈ గుంతలు పూడ్చరూ.... !

## – ప్రమాదాలకు నిలయంగా మారిన మణుగూరు బిటిపిఎస్ ప్రధాన రహదారి



**మణుగూరు, మార్చి 18 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గ మండల కేంద్రంగా చెప్పుకునే మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు అత్యంత ప్రమాదకరంగా రోడ్లు తయారయ్యాయి. పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలో పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుతున్న మణుగూరు చుట్టూ ఉన్న పరిశ్రమల కారణంగా ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలకు మంచే జరుగుతున్న గాని మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి మరమ్మత్తులు వెంటనే చేయించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని ప్రజలు వాపోయారు.మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వివిధ వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ఈ రహదారిపై నిత్యం బొగ్గు లారీలు, ఇసుక లారీలు, బస్సులు, కార్లు, మోటార్ సైకిళ్ళు లాంటి వందలాది వాహనాలు తిరుగుతుంటాయి అన్నారు. రహదారి గుంతల మయంగా తయారవడం వలన గుంతలను తప్పించబోయి ఒక్కొక్కసారి ఎదురుగా వస్తున్న వాహనాల వైపు వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి సమయాలలో గుంతలను గమనించక అనేక మంది మోటార్ సైకిళ్ళు ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. దీనికి తోడు కొంతమంది బొగ్గు టిప్పర్ల డ్రైవర్లు అధిక స్పీడుతో వెళ్లడం వల్ల కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి మరమ్మత్తులు వెంటనే చేపట్టి, అదేవిధంగా బొగ్గు టిప్పర్ ల అధిక వేగాన్ని నియంత్రించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**– కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుంది**
**– కక్షిదారులు లోక్అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి**
**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు**




**ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో) :** లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఖమ్మం కోర్టు ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాంక్ లోక్ అదాలత్ ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీ మార్గమే రాజ మార్గమని కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి 3 మాసములకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకులకు సంబంధించి కేసులు ఎక్కువగా పెండింగులో ఉన్నందున, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా బ్యాంక్ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు, ఇందులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర బ్యాంకులకు సంబంధించిన కేసులు పరిష్కరించనున్నట్లు ఆయన అన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రత్యేక అనుమతితో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రత్యేక లోకదాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. రుణ గ్రహీతలకు వడ్డీ పూర్తిగా మాఫీ చేయటంతో పాటు అసలు రుణంలో కూడా తగ్గింపు ఇస్తున్న బ్యాంకు అధికారులను ఆయన అభినందించారు. శనివారం బ్యాంక్ లోక్ అదాలత్ లో రూ. 6 లక్షలకు సంబంధించి 130 ప్రి లిటిగేషన్లను పరిష్కరించారు. అంతకుముందు ప్రధాన న్యాయమూర్తి బాల కార్మికుల నిర్మూలన, వరకట్నం రూపుమాపు, భ్రూణ హత్యలు నేరం లపై ప్రజల్లో అవగాహన, చైతన్యం కొరకు విస్తృత ప్రచారానికి రూపొందించిన వాల్ పోస్టర్లను ఆటో ల వెనుక భాగంలో అంటించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆటో డ్రైవర్లతో పిల్లలను బాగా చదివించాలని, పనులలో పెట్టకూడదని, వరకట్నం నేరమని, ఇతరుల సొమ్మును ఆశించవద్దని, భ్రూణ హత్యలు పాపమని, తీవ్రమైన నేరమని అన్నారు. వీటి నిర్మూలనకు ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్. డాని రూట్, ఎన్. అమరావతి, ఎన్. శాంతి సోని, పి. మౌనిక, ఆర్. శాంతిలత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి రామారావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం పార్థసారథి మురళి, బ్యాంకర్లు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కార్యాలయ రోడ్డుకు మరమ్మతులు చేయాలి..

## – కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి..



**తల్లాడ, మార్చి 18 (మనం న్యూస్):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో ఐకేపీ కార్యాలయానికి వెళ్లే రోడ్డులో గుంతలు ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆ రోడ్లకు అధికారులు, పాలకవర్గం మరమ్మతులు చేయాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన తల్లాడలో విలేకరులతో మాట్లాడుతూ ఈ రోడ్డులో వాహనాలు, ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సిమెంట్ రోడ్డు వేసినప్పటికీ వర్షం వల్ల మధ్యలో రోడ్డు కొట్టుకుపోయి గుంతలు పడ్డాయని పేర్కొన్నారు. దీంతో ప్రజలు ఆ రూట్ లో వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వర్షం వస్తే రోడ్డుపై నీరు నిల్వ ఉండి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని అనేకసార్లు గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఈ రోడ్డుతో పాటు ముత్యాలమ్మ ఆలయానికి వెళ్ళే రోడ్లు కూడా మరమ్మత్తులకు గురైందని తెలిపారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు, పాలకవర్గం కల్పించుకొని మరమ్మతులు చేయాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్



మధిర, మార్చి 18 (మనం న్యూస్): మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల మరియు పట్టణానికి చెందిన వివిధ గ్రామాల ,వార్డుల రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైనటువంటి 5,57,500/-లక్షల రూపాయల విలువ చేసే 16 చెక్కులను నేరుగా లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.

## తపాలా సేవలు వినియోగించుకోండి

### – సబ్ డివిజన్ అధికారి ప్రవీణ్ కుమార్

సత్తుపల్లి, మార్చి 18 (మనం న్యూస్) : మార్చి 30 వ తారీఖున భద్రాచలం నందు జరిగే శ్రీరాముల వారి కళ్యాణం తలంబ్రాలను పొందాలనుకునేవారికోసం స్పీడ్ పోస్ట్ ద్వారా అందించే గొప్ప అవకాశాన్ని తపాలా శాఖ కల్పిస్తుందని సత్తుపల్లి సబ్ డివిజన్ అధికారి కోరే ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రెండు రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి. అంతరాలయం అర్చన తలంబ్రాల కోసం రూ 450 , ముత్యాల తలంబ్రాలకోసం రూ 150 చెల్లించవలసి ఉంటుందని వారు తెలియజేసారు, దీనిలో 10 గ్రాముల కల్యాణ తలంబ్రాలు, 2 ముత్యాలు, కలబంద ప్రసాదం, అక్షింతలు, పసుపు , కుంకుమ అందజేయబడును. ఈ తలంబ్రాలు, ప్రసాదములను స్పీడ్ఈ పోస్ట్ ద్వారా ఇంటివద్దకు చేరవేసేలాగా తపాలా శాఖ వారు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. భద్రాచలం వెళ్లలేని వారు ఈ సేవ కోసం దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ ని ఈ నెల 28 లోగా సంప్రదించవలసిందిగా కోరారు.

## మల్లాది వాసు జన్మదిన, వివాహ వార్షికోత్సవం వేడుకలు



మధిర, మార్చి 18 (మనం న్యూస్):బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత ల వివాహ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ హాజరు అయి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాది వాసు జన్మదిన వేడుకల కేక్ ని అభిమానుల మధ్య కట్ చేశారు. అనంతరం వివిధ వర్గాల వారు మల్లాది వాసు సవిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మొండితోక జయకర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కనుమూరు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, కరివేద సుధాకర్, బి.వి.ఆర్, కౌన్సిలర్లు ధీరవత్ మాధవి, గద్దల మాధురి తదితరులు పాల్గొన్నారు.

## జీఎం పర్సనల్‌గా పదోన్నతి పొందిన సామ్యూల్ సుధాకర్

### – సన్మానించిన రుద్రంపూర్ సేవ సమితి సభ్యులు



**సింగరేణి, మార్చి 18 (మనం న్యూస్) :** సింగరేణి కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న సామ్యూల్ సుధాకర్ డి వై జి ఎం పర్సనల్ స్థాయి నుండి ఏజీఎం పర్సనల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన కార్యాలయములో శనివారం నాడు రుద్రంపూర్ సేవ సమితి సెక్రెటరీ భూలక్ష్మి, సేవ సమితి సభ్యులు శాలువా , పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలని సింగరేణి సంస్థకు మంచి సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ సేవ సమితి సెక్రెటరీ భూలక్ష్మి, ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవ సమితి సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హింసకు గురైన మహిళలకు భరోసా సెంటర్ సాయపడుతోంది

## – పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



**ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో) :** న్యాయం కోసం వచ్చిన బాధిత మహిళలకు అండగా నిలిచి...వారిలో మనో ధైర్యాన్ని నింపడానికి భరోసా సెంటర్ సాయపడుతోందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. భరోసా సెంటర్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఖమ్మంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో గల భరోసా సెంటర్‌ను శనివారం సందర్శించి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...హింసకు గురైన మహిళ ఎక్కడికీ వెళ్లే అవసరం లేకుండా అన్ని సేవలు అందిస్తూ వారికి అవసరమైన కౌన్సిలింగ్, వైద్యం సదుపాయం, న్యాయ సహాయం, పోలీస్ సహాయంతో భరోసాను కల్పిస్తున్నారని అన్నారు. 2022 మార్చి 18న ప్రారంభమైన ఈ భరోసా సెంటర్లో ఇప్పటివరకు పలు పోలీస్ స్టేషన్ల ద్వారా లైంగిక వేధింపులు మరియు లైంగిక దాడులు గురైన బాధిత మహిళల 95 కేసులని తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు 95 కేసులలో కౌన్సిలింగ్ ని,161 స్టేట్మెంట్ రికార్డింగ్–92, మెడికల్ సర్వీస్–39, కోర్టులో 164 స్టేట్మెంట్ రికార్డింగ్–90, బాధ్యత మహిళల హోం విజిట్–60, అవగాహన కార్యక్రమాలు–47, ప్రభుత్వం ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందించడం కోసం కాంపెన్సేషన్ అప్లై –59, విద్య మరియు వసతి సౌకర్యం కోసం బాధితులను బాలల సంక్షేమ సమితి–11, భరోసా నుండి బాధితులకు సహాయం అందించడం కోసం బాధిత మహిళల సహాయ నిధి ని 11 మందికి 55 వేల రూపాయలు సహాయం అందించటం జరిగిందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(ఎల్అండ్ఓ) సుభాష్ చంద్రబోస్, టౌన్ ఏసిపి గణేష్, ట్రాఫిక్ ఏసిపి రామోజీ రమేష్, ట్రాఫిక్ సిఐ అంజలి, భరోసా ఇంచార్జ్ ఎస్ఐ ఉమా, సంధ్యారాణి,భరోసా కోఆర్డినేటర్ రాజకుమారి మరియు స్టాప్ పాల్గొన్నారు

# మార్చి 19,20 తేదీలలో భద్రాచలం నియోజకవర్గం లో సిపిఎం జనచైతన్య యాత్ర

## – భారీ స్థాయిలో ప్రజల సమీకరణ – బహిరంగ సభలలో పాల్గొననున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్ ) :** సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య బస్సు యాత్ర మార్చి 19వ తేదీ భద్రాచలం నియోజకవర్గం లోనీ వాజేడు మండలం లోకి రానున్నదని, జన చైతన్య బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న జన చైతన్య బస్సు యాత్ర మార్చి 19వ తేదీ ఉదయం భద్రాచలం నియోజకవర్గం లోని వాజేడు మండలంలోకి ప్రవేశిస్తుందని అన్నారు. ఈ జన చైతన్య యాత్ర సందర్భంగా వాజేడు, వెంకటాపురం,చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండల కేంద్రాలలో బహిరంగ సభలు జరగనున్నాయని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని గ్రామ, గ్రామాన వాడ, వాడలా విస్తృతంగా కరపత్రాలు పంచుతూ, వాల్ పోస్టర్లు వేస్తూ ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. జన చైతన్య బస్సు యాత్రతో భారీ సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లో ప్రధానంగా గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే విధంగా ఈ యాత్ర సాగుతుందని అన్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు కేంద్ర ప్రభుత్వ కుట్ర పూరిత మతోన్మాద వైఖరిని ఎండ కొడుతూ ఈ జనచైతన్య యాత్ర ప్రజలను మేల్కొల్పుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ జన చైతన్య యాత్ర లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జూలకంటి రంగారెడ్డి జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, మల్లు లక్ష్మి, పాలడుగు



భాస్కర్, మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు మొదలగు నాయకులు పాల్గొన్నారు అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగే సభలలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# రూ.116కే ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా ఇంటి వద్దకు ముత్యాల తలంబ్రాలు

**సత్తుపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ముత్యాల తలంబ్రాలు కేవలం 116 రూపాయలతో మీ ఇంటి వద్ద కు ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా సరఫరా చేయబడును అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం సత్తుపల్లి డిపోలో ముత్యాల తలంబ్రాల కొరకు 116 రూపాయలు చెల్లించి రసీదును పొందిన అనంతరం ఆమె మాట్లాడుతూ, ఎండి సజ్జనార్ ప్రత్యేక చొరవ తీసుకొని భద్రాచలం శ్రీరామనవమికి వెళ్ళలేని వారి కొరకు నూతన ఆలోచనతో కేవలం 116 రూపాయలతో వారి ఇంటి వద్దకు ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా ముత్యాల తలంబ్రాలు చేరవేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు. భక్తులు అందరూ ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముత్యాల తలంబ్రాలు పొందాలని ఆమె సూచించారు. వివరాలకు సత్తుపల్లి 9154298594, కల్లూరు 738290 6209, అశ్వరావుపేట 9 4 9 4 2 3 2424, బంజర 9951 7842 86 సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్, సత్తుపల్లి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాషా, ఆఫీస్ స్టాఫ్ బాబూరావు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో విశ్వశాంతి విద్యార్థిని ప్రతిభ

## – జిల్లా న్యాయమూర్తిచే హర్షియాకు అవార్డు ప్రధానం



**సత్తుపల్లి టౌన్, మార్చి 18 (మనం న్యూస్):** ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ లో స్థానిక విశ్వశాంతి విద్యాలయానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎండి .హర్షియా ఖమ్మం జిల్లా టాపర్గా నిలిచారు. శనివారం ఖమ్మం ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఖమ్మం జిల్లా పేపర్ గా నిలిచిన హర్షియాకు ఈ సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి. సాంబశివరావు, ఖమ్మం రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్బిఐ టి చైర్మన్ కృష్ణ , ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు రామకృష్ణ చేతుల మీదుగా హర్సియా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా హర్షియా ను విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు ,నరుకుల్ల సత్యనారాయణ , ఉపాధ్యాయులు అభినందించారు.

# పర్యాటక ప్రాంతంగా వెన్నెల జలపాతం...

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు, మార్చి 18 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని వెన్నెల జలపాత ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శనివారం నాడు సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నెల జలపాతం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు, సీఎం కేసీఆర్ ఈ ప్రాంతాన్ని పర్యటక రంగంగా అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్ పర్యటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఆ ప్రాంతాలలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేస్తున్నామన్నారు.

# ఏజీఎం పర్సనల్‌గా పదోన్నతి పొందిన సామ్యూల్ సుధాకర్

## – సన్మానించిన రుద్రంపూర్ సేవ సమితి సభ్యులు



**సింగరేణి, మార్చి 18 (మనం న్యూస్) :**

సింగరేణి కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న సామ్యూల్ సుధాకర్ డి వై జి ఎం పర్సనల్ స్థాయి నుండి ఏజీఎం పర్సనల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన కార్యాలయములో శనివారం నాడు రుద్రంపూర్ సేవ సమితి సెక్రెటరీ భూలక్ష్మి, సేవ సమితి సభ్యులు శాలువా , పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలని సింగరేణి సంస్థకు మంచి సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ సేవ సమితి సెక్రెటరీ భూలక్ష్మి, ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవ సమితి సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

## – హాజరుకాని కొన్ని శాఖల అధికారులు

**తల్లాడ, మార్చి 18 (మనం న్యూస్):**
ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల స్థాయి అన్ని విభాగాల అధికారులు పరిషత్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు సమావేశంకు మండల స్థాయి అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులుహాజరైనారు కొంతమంది అధికారులు సమావేశానికి హాజరు కాలేదు ప్రదానంగా రెండు అంశాల మీద పనిచేయుటకు సభ ఏకగ్రీవంగా తీర్మానించారు వాటిలో మండల కేంద్రం లో ఇండోర్ స్టేడియం౯ నిర్మాణం చేయుట మరియు.సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు తీర్మానం ప్రకటించారు...
ఈ కార్యక్రమంలో జడ్పీటీసి దిరిశాల.ప్రమీల, మండల రైతు సమస్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర.వెంకట్ లాల్, ఎంపీడీవో బి.రవీంద్రా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



18

# పంట నష్టంపై వెంటనే స్పందించాలి

**– నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం 50వేల రూపాయలు అందించాలన్నారు.**
**– నిర్లక్ష్యం వహిస్తే రైతుల పక్షాన కాంగ్రెస్ పోరాటానికి సిద్ధం – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
**– చింతకాని, బోనకల్ మండలాల్లో పంటల పరిశీలన**

**ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో) :** అకాల వర్షంతో నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్ట పరిహారంపై వెంటనే స్పందించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు శనివారం బోనకల్, చింతకాని మండలాల్లో కిసాన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అకాల వర్షంతో వేల ఎకరాల్లో సాగు చేసిన పంట నేలమట్టం అయిందని అన్నారు. నష్టపోయిన వారిలో అత్యధిక మంది కౌలు రైతులే ఉన్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భారీ ఇదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో మొక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. బోనకల్ మండలంలో సుమారు 35 వేల ఎకరాలు , చింతకాని మండలంలో 25వేల ఎకరాల మొక్కజొన్న సాగు అవుతుందని తెలిపారు. ఇంత వరకు ఒక్క అధికార పార్టీ ప్రజాప్రతినిధి నష్టపోయిన పంటలను పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో సంప్రదించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఎక్కువ శాతం మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని వాటి పెట్టుబడికి కనీసం 50 వేల రూపాయలు ఖర్చు అయిందని ప్రభుత్వం నష్ట పోయిన రైతుల్ని ఆదుకునేందుకు 50వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులు ఆడో ఇడో అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టారని అకాల వర్షంతో వారికి కన్నీళ్లు మిగిలయాని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం అవతమని హెచ్చరించారు. నష్ట పోయిన పంటల పరిశీలనలో భాగంగా చింతకాని మండల పరిధిలో నాగుల్వంచ గ్రామంలో యేసు, పాతర్లపాడు గ్రామంలో మొక్కజొన్న పంటలను, బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామంలో వట్టి కొండ కృష్ణయ్య రైతు 35 ఎకరాల్లో మొక్కజొన్న పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మోక్కా శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు, చింతకాని మండల కిసాన్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, బోనకల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ చెబోలు మల్లిఖార్జున, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగర్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, గ్రామ శాఖ అధ్యక్షులు వట్టికొండ కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు బంధం సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్రునాయక్, సేవాలాల్ అధ్యక్షుడు చింటేటి సురేష్, సొసైటీ నెంబర్ జొన బోయిన గోవింద్, కందిమల్ల అచ్యుతరావు, తాళ్లూరు రవి, తాళ్లూరి అనిల్, గండు రమేష్, వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## 58,59 జి. ఓ ద్వారా లబ్దిదారులకు ప్రభుత్వ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ, మార్చి 18 (మనం న్యూస్):**
తల్లాడ పట్టణం లోని రైతు వేదిక లో జరిగిన సమావేశం లో తాసిల్దార్ గంట. శ్రీలత అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ పట్టాల పంపిణీ కార్యక్రమం మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.రైతు వేదిక లో జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సమస్యలలో ఉండి సరైన ధ్రువపత్రాలు లేని వారు హక్కులు లేని వారి ఇబ్బందులను తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని పట్టాలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు అన్నారు.తల్లాడ లో జీవో 58, 59 ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు పంపిణీ చేశారు. 120 గజాల లోపు భూమిని నిరుపేదలు జీవో 58 ద్వారా హక్కులు పొందవచ్చునని అన్నారు. రుణాలు కూడా పొందవచ్చునన్నారు. అనేక ఏళ్లుగా ఇబ్బందులను మేమంతా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కట్ ఆఫ్ తేదీ గతంలో 2014 తేదీ ఉండగా దానిని 2020 కి పెంచి ఊరటనిచ్చిందని అన్నారు. 120 గజాలకు మించి ప్రభుత్వం నిర్ణయించిన వారికి జీవో 59 మేరకు దరఖాస్తులు చేసుకోన్న వారికి వర్తిస్తుందని అన్నారు. ఈ రెండు 58, 59జీవోలను ప్రభుత్వం పొడిగించిందన్నారు.



## అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**– ఏన్కూరు ఎంపీపీ ఆరెం వరలక్ష్మి**



**ఏన్కూరు, మార్చి 18 (మనం న్యూస్):** అల్పపీడన ద్రోణి ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ ఆరెం వరలక్ష్మి సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. రెండు రోజులుగా మండలంలో కురిసిన అకాల వర్షాలకు మిర్చి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలగిపోనందున మిర్చి రైతులు తమ పంటను రక్షించుకునేందుకు పట్టాలతో తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మరో రెండు, మూడు రోజులు వర్షాలు ఉండడంతో రైతులు జాగ్రత్త వహించాలని కోరారు.

## శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో జీవన్‌లాల్ ప్రత్యేక పూజలు



**ఏన్కూరు, మార్చి 18 (మనం న్యూస్):** మండల పరిధిలోని గార్లఒడ్డు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ తనయుడు, రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్ లాల్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీవన్ లాల్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకుల వేదమంత్రాలతో ఆశీర్వచనం అందుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలు నాయక్, స్థానికి సర్పంచ్ భుక్యా కాంతి-బాలాజి, ఏన్కూరు పట్టణ అధ్యక్షులు ఈవూరి సైదులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి కల్వర్టు కిందికి వెళ్లిన కారు..



**కరకగూడెం, మార్చి 18 (మనం న్యూస్):** కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రాళ్లవాగు వద్ద అదుపుతప్పి ఆంజనేయ భక్తులు కారు, కలవర్టు కిందికి వెళ్ళింది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ జీవన్ రాజు ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా, సోను గ్రామానికి చెందిన ఆంజనేయ భక్తులు భద్రాచలం వెళ్లి మొక్కులు చెల్లించుకొని తిరిగి వస్తున్న క్రమంలో కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రాళ్లవాగూ వద్ద అదుపుతప్పి కల్వర్టు కిందికి వెళ్లడంతో ప్రమాదం జరిగింది అని, ఈ ప్రమాదంలో భక్తులకు చిన్నచిన్న గాయాలవడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమచికిత్స చేసి వారిని పంపించడం జరిగింది ఎస్ఐ జీవన్ రాజు తెలిపారు.

# సుందర్‌రామ్‌కు బార్ కౌన్సిల్ ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్ అందజేత

## – న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న, సుందర్ రామ్

**కరకగూడెం, మార్చి 18 (మనం న్యూస్) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో చాలా ప్రాముఖ్యత కలిగిన న్యాయవాద వృత్తిని గతంలో పట్టణాలకు చెందిన సంపన్నులు మాత్రమే కొనసాగే వారని ఇటీవల కాలంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాల విద్యార్థులు కూడా న్యాయవాద వృత్తిలోకి వస్తున్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధికి దూరంగా నెట్టబడిన గ్రామీణ ప్రాంతాల్లో ఆధిపత్య వర్గాల జులుము కొనసాగుతున్న నేటి తరుణంలో గ్రామీణ యువకులు న్యాయవాద వృత్తిలోకి రావడం మంచి పరిణామమని తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్రోల్మెంట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర బార్ కౌన్సిల్లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతనంగా న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టిన న్యాయవాదులకు ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్లు అందించారు.

**గ్రామీణ న్యాయవాదులకు అభినందనలు :**

నూతనంగా న్యాయవాద వృత్తిలోకి అడుగిడిన న్యాయవాదులకు పలువురు నాయకులు బార్ కౌన్సిల్ సభ్యులు అభినందనలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్ణశాలకు చెందిన యగ్గడి సుందర్ రామ్ కు, ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్ అందించి అభినందనలు తెలిపారు. తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్లు చలకాని వెంకట యాదవ్, ఫణీంద్ర భార్గవ్, తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు రఘునందన్, న్యాయవాదులు సాయిని నరేందర్, రాచకొండ ప్రవీణ్, కిషోర్ కుమార్,నునవత్ రవీందర్ లు అభినందనలు తెలిపి మాట్లాడారు. సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న అసమానతలు, నేరాలను అదుపు చేయడంలో న్యాయవాద వృత్తి చాలా కీలకమైందని, మానవీయ విలువలను పెంచడంలో న్యాయవాద వృత్తి ఎంతో ఉపయోగపడుతుందని అలాంటి వృత్తిలోకి గ్రామీణ ప్రాంత యువత రావడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని వారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రజలు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ మహిళలు ఎన్నో రకాలుగా అవమానాలకు, హింసలకు గురవుతున్నారని అవనిలో సగభాగమైన మహిళల రక్షణకు మహిళా న్యాయవాదులు ఎంతో మేలు చేస్తారని అలాంటి న్యాయవాద వృత్తిలోకి ఇటీవల కాలంలో మహిళలు పెద్ద ఎత్తున వస్తున్నారని, గ్రామీణ మహిళలు వృత్తి లోకి రావడం వల్ల మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.మారుమూల అట్టడుగు ప్రాంతాల నుండి పేదరికం నుండి అభివృద్ధి చెందుతున్న



వారు న్యాయవాద వృత్తిలోకి రావడం వల్ల నిరక్షరాస్యులకు, నిస్సహాయకులకు, పేదలకు ఎంతో మేలు జరుగుతుందని వారన్నారు. నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన వారికి వివిధ సంఘాల నాయకులు వెలుగు వనిత, పటేల్ వనజ, సోమ రామమూర్తి, న్యాయవాద సంఘ నాయకులు గునిగంటి శ్రీనివాస్, అచ్యుత్, చంద్రశేఖర్, న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, అంబరీష్, అల్లం నాగరాజు, చింతం ధనుంజయ, ఇజ్జగిరి చంద్రశేఖర్, నిఖిల్ కుమార్, అర్వం రాంబాబు, వలిశెట్టి గాంధీ, నల్లపు రాజు, శ్యాం ప్రసాద్, జె జె స్వామి, రాజబాబు, రఫిక్, అన్వర్ తదితరులు అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలోనే మధిర అభివృద్ధి

## – జిల్లా పరిషత్ చైర్మన్



**మధిర టౌన్, మార్చి 18 (మనం న్యూస్):**

బిఆర్ఎస్ పాలనలోనే మధిర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటీలో చేపట్టిన గుడ్ మార్నింగ్ కార్యక్రమం నాలుగో వార్డ్ లోని ఇల్లందలపాడులో ముగిసింది. చైర్పర్సన్ మొండి తోక లత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ కష్టాలు తెలిసిన వ్యక్తి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం వలన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో శరవేగంగాదూసుకుపోతోందన్నారు.బిఆర్ఎస్ పాలనలో మధిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మధిర చెరువు కట్టను ట్యాంక్ బాండగా మార్చే నిర్మాణం పనులు, సమీకృత మార్కెట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. అంబేద్కర్ సెంటర్ సుందరీకరణ, సెంటర్ లైటింగ్ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణా తల్లి విగ్రహం వద్ద నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మధిర అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి ఐటి మరియు పురపాలక శాఖ కల్వకుంట్ల తారక రామారావుకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్స్ మల్లాది వాసు సవిత, ధీరావత్ మాధవి, గద్దల మొండితోక జయకర్, అరిగే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోండి

## – సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్

**మధిర, మార్చి 18 (మనం న్యూస్):** పోస్టల్ జీవిత బీమాను ప్రతి ఒక్కరూ తీసుకొని అధిక బోనస్సును పొందటంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని మధిర సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ వి బాజీ బాబా అన్నారు.శుక్రవారం మధిర ఉప తపాలా కార్యాలయంలో జరిగిన పోస్టల్ జీవిత బీమా మేళాలో ఆయన మాట్లాడుతూ ఈ స్కీం లో తక్కువ ప్రీమియంతో ఎక్కువగా బోనస్ పొందవచ్చని తెలిపారు.19 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వరకు ఈ స్కీమ్ కు అర్హత ఉంటుందని తెలిపారు.ఇంతకుముందు గ్రామీణ ప్రాంతాల వారికి మాత్రమే ఈ సౌకర్యం ఉన్నదని కానీ పి ఎల్ ఐ ద్వారాగ్రాడ్యుయేట్లకు కూడాఈ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. తపాలా జీవిత బీమా ద్వారా పోస్టల్ డిపార్ట్మెంట్ కస్టమర్లకు మెరుగైన సౌకర్యాలుఅందించటానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ మేళాల ద్వారా గ్రామాల్లో చైతన్యవంతం చేసి తపాలా జీవిత బీమా పాలసీలను అధిక సంఖ్య లో చేయటానికి కృషి చేస్తున్నట్లు ఆయన



తెలిపారు ఇంతకుముందు పోస్టల్ డిపార్ట్మెంట్లో మేళాలు నిర్వహించడం ద్వారా నిర్దేశిత లక్ష్యాలను సాధించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది మరియు గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం



**బోనకల్, మార్చి 18 (మనం న్యూస్) :** మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామ సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఈనెల 22వ తారీఖున రావినూతల గ్రామంలో జరుగు జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు రావినూతల గ్రామంలో. సాయంత్రం 6 గంటలకు జనచైతన్య సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే అందుకు ఈ యొక్క యాత్ర కొనసాగుతుందని భవిష్యత్తులో బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని మతోన్మాద బిజెపి పార్టీని ఓడించేందుకు ప్రజలందరూ సన్నద్ధం కావాలని అందుకు ప్రతి ఒక్కరూ సైనికులు లాగా పనిచేయాలని అందుకు ఈ యాత్ర ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాజీ ఎంపీపీ జడ్పిటిసి కొమ్ము శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు ఏడునూతల.లక్ష్మణరావు ,ఉమ్మనీని రవి ఉప సర్పంచ్ కారంగుల. చంద్రయ్య, కళ్యాణపు బుచ్చయ్య నల్లమోతు నాగేశ్వరరావు డివైఎఫ్ఐ మధుర డివిజన్ మాజీ కార్యదర్శి తమ్మరపు లక్ష్మణరావు. వల్లంకొండ సురేష్, పొన్నం. రాంబాబు ,శాఖ కార్యదర్శి బండి చంద్రరావు , గోళ్ళ ముత్తయ్య, పుచ్చకాయల వలరాజు నాగ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# ఆయుష్మాన్ భారత్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**పాల్వంచ టౌన్, మార్చి 18 (మనం న్యూస్) :** శనివారం పాల్వంచ లోని దమ్మపేట సెంటర్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ గురించి సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు దేశం లోని పేద ప్రజల కోసం నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన ఒక గొప్ప పథకం ఆయుష్మాన్ భారత్ అని అన్నారు.రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ యొక్క పథకానికి అర్హులే కాక పోతే రేషన్ కార్డు కు ఆధార్ కార్డు అనుసంధానం అయి ఉండాలని అన్నారు.ఈ పథకం లో దేశం లో ఏ ప్రాంతం లో నైనా కార్పొరేట్ వైద్యం ఉచితంగా చేయించుకోవచ్చు అని అన్నారు.కానీ ఈ పథకం గురించి ప్రజల్లో కి పూర్తి స్థాయి లో తెలియక పోవడంతో చాల మంది ఈ ఆయుష్మాన్ భారత్ పథకం అప్లై చేసుకోవడం లేదు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం పై అవగాహన లేదు కనుక సంబందించిన అధికారులు కూడ ఈ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించాలి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ పథకం క్రింద ముఖ్యంగా గుండె,కాలేయం,కిడ్నీ శస్త్ర చికిత్సలు మరియు సుమారు 1400 వ్యాధులకు ఈ పథకం ఉపయోగం పడుతుందని అన్నారు




కాబట్టి రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం తప్పని సరిగా ఆయుష్మాన్ పథకాన్ని అప్లై చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్,యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు లక్ష్మణ్,బత్తుల వెంకటేశ్వర్లు,గుండు రాజు,అజ్మీరా హాధిరామ్,బియ్యని విజయ్ కుమార్ ,కంబాల సురేందర్,యస్కె ఖమూరుద్దీన్,రేఖల ప్రభాకర్,పాపావత్ నరేందర్,కిట్టు,అశోక్,శేఖర్,భాను లు పాల్గొన్నారు

# అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన జడ్పీటీసీ, సొసైటీ చైర్మన్, బీఆర్ఎస్ బృందం..

**కొణిజర్ల, మార్చి 18 (మనం న్యూస్) :** వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశానుసారం శనివారం జడ్పీటీసీ పోట్ల కవిత, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, బీఆర్ఎస్ నాయకులు కలిసి కొనిజర్ల మండలంలోని అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిసీలించడానికి పెద్ద మునగాల రెడ్డిగూడెం కొండ వనమాల,పాత కాచారం, కొత్త కాచారం,చిన్న మునగాల తదితర గ్రామాలలో పర్యటించి అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించినారు. ఈ సందర్బంగా స్థానిక జడ్పిటిసి పోట్ల కవిత మాట్లాడుతూ తుఫాను కారణంగా ఎక్కువశాతం కొణిజర్ల మండలంలోనే పంట నష్టం జరిగిందని ,అకాల వర్షం తీరని నష్టం కలగజేసిందని ప్రభుత్వం నుండి తగు విధంగా సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే రాముల నాయక్ దృష్టికి తీసుకువెల్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చి రైతులు కష్ట సమయంలోనే దైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, కో ఆప్షన్ మెంబర్ మౌలానా, ఎంపీటీసీ మార్కపూడి అంబేద్కర్, చిన్నమునగాల సర్పంచ్



కాంపెల్లి స్వప్న , గోపవరం ఉప సర్పంచ్ గుర్రం వెంకటేశ్వర్లు, పూనాటి బాబురావు, చింతనిప్పు బాబు, చెరుకుమల్లి మోహన్ రావు, వనమా వెంకటేశ్వరరావు, తాత పవన్, నగేష్, రామయ్య, శ్రీను, కాకర్ల కృష్ణ, గోసు సాయిబాబా, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, రమేష్, వేణు, డాన్ బాబా, నాగేశ్వరరావు, భాస్కర్, బైరెడ్డి సత్యం, మాదినేని రాంబాబు, వెంకటేశ్వర్లు కృష్ణ నరసయ్య ఇల్లూరి వెంకటేశ్వర్లు, కాచారం సర్పంచ్ రంగు సత్యనారాయణ, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు .

# సీనియర్ గ్రామీణ వైద్యుడు సురభి వెంకటేశ్వర్లు మృతి

## – గ్రామీణ వైద్యుల సహాయక సంఘం నాయకుల నివాళి

**నేలకొండపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పైలంపల్లి గ్రామంలో గత 40 సంవత్సరాలకు పైగా పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించిన సురభి వెంకటేశ్వర్లు శనివారం మృతి చెందారు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి వీరాచారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్ కే తానిషా, సురభి వెంకటేశ్వర్లు స్వగ్రామం శాంతినగర్ చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంకటేశ్వర్లు మరణ వార్త తెలుసుకున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురభి వెంకటేశ్వర్లు వృత్తి పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగున్నారన్నారు. గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని



కొనియాడారు. నేడు ఆయన మరణం గ్రామీణ వైద్యుల సహాయక సంఘానికి, ప్రజలకు తీరని లోటు అన్నారు. భౌతిక కాయన సందర్శించిన వారిలో సంఘం మండల గౌరవ అధ్యక్షుడు జిడుగు రామబ్రహ్మం, మండల అధ్యక్షుడు ఎస్కె మోహిన్ మియా, కార్యవర్గ సభ్యులు జీ రవి, చందర్ రావు, ఎస్.కె సోందుమియా, లక్ష్మయ్య, రవి, ఎస్ కే అహ్మద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ ఉద్యోగులుకు పేస్కేల్ జిఓ విడుదలపై హర్షం

## – కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**నేలకొండపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** సెర్ప్ ఉద్యోగులకు ప్రభుత్వం పే స్కేల్ జీవో నెంబర్ 11 విడుదల చేయడం పట్ల ఉద్యోగులు సిబ్బంది శనివారం హర్షం వ్యక్తం చేశారు. గత 23 సంవత్సరాలనుండి మహిళ సంఘాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగుల చిరకాల కోరికను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంతో ఉద్యోగులు, సిబ్బంది ఒకరినొకరు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్బంగా నేలకొండపల్లి మండల సమాఖ్య నందు ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తమ కోరిక నెరవేర్చేందుకు సహకరించిన ఆర్థిక మంత్రి హరీష్ రావు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబల్లి దయాకర్ రావు ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీ లు పెద్దపాక వెంకటేశ్వరరావు, పి. నాగమణి, బానోత్ మోహనరావు, సురేఖ, మంగమ్మ, వెంకటరావమ్మా, వై. నాగమణి, అకౌంటెంట్ జయమ్మ, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి, విఓఏ లు శైలజ, నాగమణి, సునీత తదితరులు పాల్గున్నారు.






# మండ్రాజుపల్లి సొసైటీ చైర్మన్ తోటకు సన్మానం

**నేలకొండపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలోని మండ్రాజుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తోట వెంకట్రావును శనివారం సంఘం కార్యాలయంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం శాలువతో ఘనంగా సన్మానించారు. సొసైటీ పరిధిలోని రైతులు, లబ్ధిదారుల నుండి రుణాల వసూళ్లలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు వారి అవసరాల మేరకు రుణాలను అందించడంతోపాటు వాటిని సకాలంలో వసూలు చేస్తూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సొసైటీ చైర్మన్ తోట వెంకట్రావు కృషి ప్రశంసనీయమన్నారు. వెంకట్రావు స్ఫూర్తితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి సొసైటీ పాలకవర్గం రుణాల వసూళ్లు, సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ అట్లూరి వీరబాబు, ఖమ్మం డీసీవో విజయకుమారి పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ



**ములకలపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** మండలం పరిధిలోని తిమ్మంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ,పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి పాల్గొన్నారు.ఆలయ కమిటీకి ఆయన రూ.10,000/- విరాళం అందచేసారు. అనంతరం ఆలయ కమిటీ ,గ్రామ పెద్దలతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో స్థానిక నాయకులు శేషామతం.వెంకటేశ్వరరావు, పుప్పాల.నాగేశ్వరరావు, పోతుగంటి.కృష్ణ, సిద్దయ్య,సునీల్ మరియు ఆలయ కమిటీ సభ్యులు రాయల భాస్కర్ ,శ్రీహరి మరియు మాజీ ఎంపీటీసీ కల్లూరి పద్మ,,సురభి.రాజేష్, దేవళ్ళ.భిక్షం బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గుంట్రు.కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల ఆశయ సాధనకు కృషి చేయాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**తిరుమలాయపాలెం, మార్చి 18 (మనం న్యూస్) :** ప్రజాపంథా సీనియర్ నాయకులు పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాయల నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల నాగేశ్వరావు ఎంతో ఆదర్శ నాయకుడని ఆయన గ్రామ అభివృద్ధికి ప్రతిక్షణం కృషి చేశాడని కుటుంబమంతా పార్టీ కోసం శ్రమించారని తుది శ్వాస వరకు నమ్మిన పార్టీ సిద్ధాంతం కృషి చేశారని ఆయన మృతి చెందడం బాధాకర విషయం అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ మౌలానా సిద్ధినేని కర్ణ కుమార్ నాన్న బాల రామ కృష్ణ దాసరి రాము దంతాల బాలరాజు సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకొమ్మటి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సర్పంచ్ గద్దల రమేష్



**పాల్వంచ రూరల్, మార్చి 18 (మనం న్యూస్) :** పాల్వంచ మండల పరిధిలోని దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీకి చెందిన బల్లెం మోతీరు ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై ప్రమాదవశాత్తు కాలు విరిగి పోవడంతో విషయం తెలుసుకున్న దంతల బోర సర్పంచ్ గద్దెల రమేష్ శనివారం బాధితుడు ఇంటికి వెళ్లి పరామర్శించి మందుల నిమిత్తం 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మానవత్వం చాక్కుకున్నారు సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అందరు బాగుండాలి అందులో నేనుండాలి అనే నినాదంతో మనం సంపాదించే దానిలో కొంచెమైనా పేదవారికి సహాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నానని తెలిపారు విరిగిన కాలుతో మంచాన పడి ఉన్న బొళ్ళెం మోతీరు ఆర్థిక సహాయం అందించిన గద్దల రమేష్ సర్పంచ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు

# గురవయ్య పార్థివ దేహానికి మాధవీరెడ్డి నివాళి



**తిరుమలాయపాలెం, మార్చి 18 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం తిరమలాయపాలెం మండలం తిరమలాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ల గురవయ్య స్వర్గస్థులు అయినారు, విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి స్వర్గీయ గురవయ్య గారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహం పైన కాంగ్రెస్ జండాను కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతి ని తెలిపారు మాధవీ రెడ్డి గారి తో పాటు తిరమలాయపాలెం ఎంపీటీసీ రేణుకా లింగయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజురస్, గోకినపల్లి శ్రీనివాస్, కొమ్ము భాస్కర్, తాటికొండ కిరణ్, సీమ ఉపేందర్, సీమ భూపాల్, తోమాటి అధరయ్య, గుండ్లపల్లి శివ, ఉండేటి ప్రకాష్, ఉండూరి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్ము కోటయ్య ఇతర మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని స్వర్గీయ గురువులు గారికి నివాళులు అర్పించారు




# బిజెపి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత

## పోలీసులకు బిజెపి కార్యకర్తలు మధ్య తోపులాట... కేటీఆర్ రాజీనామా చేయాలనీ డిమాండ్

**ఖమ్మం, మార్చి 18(మనం న్యూస్)** : టీఎస్ పి ఎస్సీ పేపర్ లీకేజీ నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి యత్నించారు. ప్రశ్నాపత్రం లీకేజీ కి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ వారు ప్రదర్శనగా వచ్చి కలెక్టరేట్ గేట్లు గోడలెక్కే ప్రయత్నం చేశారు. కొంతమంది కార్యకర్తలు కలెక్టరేట్ లోపలికి పార్టీ జెండాలతో లోనికి వెళ్లారు. పోలీసులు అడ్డుకొని వారిని వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. వ్యక్తిగత పూచికత్తుపై వదిలేశారు. ఈ సందర్భంగా ఆందోళనఉద్దేశించి పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి సారి చెబితే సరిపోదని నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని ఆరోపించారు. తెలంగాణలో లిక్కర్ మాఫియా సాండ్ మాఫియా ల్యాండ్ మాఫియా ప్రశ్నాపత్రాల లీకేజ్ మాఫియా గంజాయి మాఫియా ఈ రకంగా పూర్తిగా కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను భ్రష్టు పట్టించిందని వారు తీవ్రంగా విమర్శించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేంద్ర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, ప్రదీప్ శ్యామ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ సరస్వతి, అరుణ,విజయ, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత పాల్గొన్నారు.



# జెకే ఓసి లో ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో ఫిట్ మీటింగ్



**ఇల్లందు మార్చి 18 (మనం న్యూస్)** : ఇల్లందు సింగరేణి జె కే ఓ సి. లో ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు లింగాల జగన్నాథం. శనివారం ఏర్పాటుచేసిన ఫిట్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్. ఐ ఎన్ టి యు సి. రాష్ట్రస్థాయి నాయకులు జనక్ ప్రసాద్. నరసింహారెడ్డి. త్యాగరాజు. ధర్మపురి. మహమ్మద్ హాజరై మాట్లాడుతూ. ఇల్లందు నల్ల బంగారం(బొగ్గు) పుట్టిన ఊరు దీనికి మరో పేరు బొగ్గుట్ట. బొగ్గుట్ట డివిజన్ ను జనవరి నెల 2023 మూడు నెలల ముందే జేకే ఓ సి కార్మికులకు ( ప్రొడక్షన్ సైడ్ పనిచేసిన ప్రతీ కార్మికునికి కోల్ డిస్పాచ్ లో భాగం పంచుకున్న ప్రతి కార్మికుల కు పార్టీలకు యూనియన్ లకు అతీతంగా సన్మానం చెయ్యాలని సదుద్దేశంతో నిర్వహించాము. అదేవిధంగా ఏరియా హాస్పిటల్ పనిచేయుచున్న సీనియర్ సిబ్బందికి. డాక్టర్ కు, ఆంబులెన్స్ డ్రైవర్ కి సన్మానం చేశారు. జెకె ఓసి లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వారు. కార్మికులు కూసున్న క్యాంటీన్ కి వెళ్లి ఈ సన్మానం వద్దకు రానీయకుండా అడ్డుకున్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి వారిని సన్మానించుకోవాలనే సదుద్దేశంతో ఇంత శక్తివంతమైన కార్మికులు ఇల్లందులో పనిచేస్తున్నారు. భవిష్యత్తులో ఈ ఇల్లందు డివిజన్ ను ప్రవేటు వాళ్ళ చేతిలో పెట్టకుండా. సింగరేణి యాజమాన్యం వారి పూసపెల్లి ఓసి ని నడిపించాలని. ఇంకా నా కార్మిక సోదరలు ఈ డివిజన్ ను శక్తి వంచన లేకుండా పనిచేసే ముందంజలో ఉంచుతానికి నా కార్మిక సోదరులు పని చేయుటకు సిద్ధంగా ఉన్నారని యాజమాన్యం వారికి ఐ ఎన్ టి యు సి. యూనియన్ గా వారికి మనవి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా. ప్రజెంట్ ఆఫ్ జనరల్. జనక్ ప్రసాద్. ఇల్లందు డివిజన్ వైస్ ప్రెసిడెంట్.లింగాల జగన్నాథం. జనరల్ సెక్రెటరీ.నరసింహారెడ్డి . రీజినల్,జనరల్,సెక్రెటరీ.త్యాగరాజు . పి. ధర్మపురి. సెంట్రల్ కమిటీ నాయకులు. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ. మహమ్మద్ . ఇల్లందు.బ్రాంచ్ కార్యదర్శి. ఆర్ కన్నయ్య .జెకె ఓసి ఫిట్ సెక్రటరీ. సేవియా నాయక్ . ఎండి. అన్వర్ బ్రాంచ్ కార్యదర్శి . ఎస్ పి సి ఫిట్స్ కార్యదర్శి. ఎల్ వీరన్న. అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ. టి.పవన్ కుమార్. ఎస్.కె. రియాజ్ పాషా . జెకె ఓ సి. కొండేటి చిన్నా పాల్గొన్నారు.

# విజయవంతంగా కంటి వెలుగు

(మొదటి పేజీ తరువాయి)

అంటే సూపర్వైజర్, ఏఎన్ఎం, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆశా వర్కర్ లు వుంటారు. ప్రతి బృందానికి ఒక వాహనం ఏర్పాటుతో పాటు, జిల్లాలో 2 బఫర్ బృందాలు సిద్ధంగా ఉంచారు. క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటుచేసి, కార్యక్రమ అమలు పర్యవేక్షణ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, రైతు వేదికలు మొదలగు చోట్ల కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు చేశారు. శిబిరంలో ఆటో రిఫ్లాక్టో మీటర్, ట్రయల్ లెన్స్ బాక్స్ విత్ ఫ్రెమ్, స్నేలైన్ చార్ట్, టార్చిలైటు తదితర అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచి, మౌళిక వసతుల కల్పన చేశారు. కంటి పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి రీడింగ్ కళ్ళద్దాలు పరీక్ష అయిన వెంటనే అందించడం, ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు అవసరం వారికి వారం పది రోజుల్లో వారి వారి ఇళ్ల వద్దకే అందేలా పటిష్ట కార్యాచరణ చేపట్టారు. అవసరమైన వారికి ఆపరేషన్లకు చర్యలు తీసుకుంటున్నారు.

శిబిరాల వివరాలు ముందస్తుగా ఆయా డివిజన్/వార్డు/గ్రామ ప్రజలకు టాం టాం ద్వారా, పారిశుద్ధ్య ట్రాక్టర్, ఆటోలలో ఆడియో సందేశం ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి తెలియజేశారు. మునిసిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా, అంగన్వాడీ టీచర్ల చే ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేయడం, ప్రజలను కంటి వెలుగు శిబిరానికి సమీకరణకు ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్, గ్రామాల్లో సర్వ సభ్య సమావేశాలు నిర్వహించి, ప్రజాప్రతినిధులకు కంటి వెలుగు కార్యక్రమ కార్యాచరణ అందజేసి, కార్యక్రమ విజయవంతానికి భాగస్వామ్యం చేశారు. జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ చే శిబిరాల ప్రారంభోత్సవంతోపాటు, జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ప్రతిరోజూ కంటి వెలుగు శిబిరాల సందర్శన, పథకం నూటికి నూరు శాతం లక్ష్యం మేరకు కంటి పరీక్షలు చేపట్టి, విజయవంతం అయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టారు.

కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని జనవరి 18 న ప్రారంభించారు. మార్చి 17 (శుక్రవారం) నాటికి 40 రోజులు పూర్తయింది. ఇప్పటి వరకు 2 లక్షల 89 వేల 145 మందికి కంటి పరీక్షలు చేపట్టారు. అందులో ఒక లక్షా 38 వేల 263 మంది పురుషులు, ఒక లక్షా 50 వేల 778 మంది స్త్రీలు, 60 మంది ట్రాన్సజెండర్లు వున్నారు. ఇందులో ఒక లక్షా 81 వేల 105 మంది కంటి సమస్యలు లేనివారు ఉండగా, 67 వేల 17 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పరీక్షలు జరిగిన వెంటనే అందించారు. రీడింగ్ కళ్ళాద్దాలను అందజేసిన వారిలో 40 ఏళ్ల లోపు వయసున్న వారు 9 వేల 928 మంది ఉండగా, 40 ఏళ్ల వయస్సు దాటిన వారు 57 వేల 60 మంది ఉన్నారు. అవసరమైన 41 వేల 23 మందికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాల కొరకు ఆర్డర్ వేయగా, ఇప్పటి వరకు 17 వేల 80 మందికి వారి వారి ఇండ్ల వద్దకే అందించినట్లు, మిగతా వారికి వచ్చినవి వచ్చినట్లు వెంట వెంటనే వారి వారి ఇండ్ల వద్దకు అందజేయనున్నారు.

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు... ఆ కళ్ళు సరిగా లేకపోతే అన్ని సమస్యలే. మన ఇండ్లలో చాలా మంది పెద్దవాళ్ళు, తమకు కంటి సమస్యలు ఉన్నా, చూపు తగ్గినా... ఆ విషయం బయటకు చెప్పారు. డాక్టర్ దగ్గరికి వెళ్తే డబ్బు ఖర్చు అవుతుందని, రాజీ పడిపోతారు. ప్రజలకు చాలా మేలు చేసే పథకం కంటి వెలుగు పథకం. ప్రభుత్వం ద్వారా ఉచిత కంటి పరీక్షలతో పాటు, అవసరమైన మందులు, కళ్ళద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీరామనవమికి వచ్చే భక్తులకు..

(మొదటి పేజీ తరువాయి)

జోన్లుగా విభజించి, ప్రతి జోనుకు ఒక ఎంపీవో తో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు ఆయన చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743- 232444 నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది ఏఈలు, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రతి సెక్టార్ కు మంచినీటి సరఫరాకు ఏఈలను నియమించాలని మిషన్ భగీరథ ఈ ఈ ని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక వాహనాలను, ఎస్టింగ్విష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. భక్తులు వాహనాలు పార్కింగ్ కొరకు 5 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. పార్కింగ్ ప్రాంతాల్లోనే భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధానం చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట భారికేడింగ్ ఏర్పాటుతో పాటు నాటు పడవలను, గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికలు బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచల భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. వంతెనపై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఎర్పాట్లు పరిశీలించి విద్యుత్ అధికారులు ధృవీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. చిన్నారులు తప్పిపోయిన సందర్భంలో గుర్తించడానికి వీలుగా జేబులో చిరునామాతో పాటు సెల్ ఫోన్ నెంబర్లను పెట్టాలని ఆయన భక్తులకు సూచించారు. హోటల్ యజమానులు ఆహార పదార్థాలకు నిర్ణీత ధరలను నిర్దేశించాలని, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. హోటల్లో రూములు ఖాళీలు, ఆక్రమణ పై ఎప్పటికప్పుడు పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం తలంబ్రాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా 70 కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం విచ్చేసిన ప్రతి భక్తునికి తలంబ్రాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన దేవస్థానం అధికారులకు సూచించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిపిఆర్ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, దేవస్థానం ఈవో రమాదేవి,డిఆర్ఓ అశోక్ చక్రవర్తి ,ఆర్డిఓ రత్న కళ్యాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతు సేవకు పునరంకితం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతులు సగర్వంగా తలెత్తుకుని తిరిగేలా అభివృద్ధి పరిచిన ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. కాకతీయుల కాలంలో రైతుల అవసరాలను గుర్తించి చెరువులను ఏర్పాటు చేస్తే, గత ప్రభుత్వాలు పట్టించుకోకపోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమంతో చెరువుల పునరుద్ధరణ, ఉచిత 24 గంటల కరెంటుతో రైతులకు పుష్కలంగా నీరు అందించిదన్నరు. రైతుబంధుతో రైతులకు పంటలకు ముందుగా పెట్టుబడి, రైతు కుటుంబాలకు భరోసాగా రైతు బీమాను అందించిందన్నారు.

# వందనంలో విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం సమయంలో మేకలు కాసేందుకు వెళ్లిన వీరు తిరిగి రాలేదు. దీంతో బంధువులు వారు వెళ్లిన ప్రాంతం వైపు వెళ్లి చూడగా విద్యుత్ తీగల కు మేకలు తగిలి మృతి చెంది ఉన్నాయి. అక్కడనే వారు విగత జీవులుగా కనిపించారు. మేకలను లాగే క్రమంలో ఈ దంపతులు కూడా విద్యుత్ ఘాతానికి గురై మరణించినట్లు భావిస్తున్నామని బంధువులు తెలిపారు. వీరి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులకు ఇద్దరమ్మాయిలు , ఒక అబ్బాయి. ముగ్గురికీ వివాహాలు అయ్యాయి.

# క్రీడలతో మానసికోల్లాసం : ఎస్పీ శరత్ చంద్ర పవార్

### .......ఖోఖోలో తొర్రూర్, కబడ్డీలో మహబూబాబాద్ జట్టు విజయం

**మహబూబాబాద్, మార్చి 18 (మనం ప్రతినిధి):** పోలీసులు శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి, మానసి కోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు.శనివారంనాడు స్థానిక జిల్లా కేంద్రములోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహించిన మహిళా పోలీస్ కబడ్డీ ,కోకో పోటీలలో జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడంతో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు.క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఓ జర్మన్ తత్వవేత్త చెప్పిన మాటను ఎస్పీ ఉదహరించారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమని, గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికి తీస్తాయని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పేర్కొన్నారు. అనంతరం కబడ్డీ కోకో పోటీలలో గెలుపొందిన ఇరు జట్లకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ బహుమతులను అందజేశారు.ఈ



కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు ,గేమ్ ఆర్గనైజర్ అర్. ఐ సురేష్, టౌన్ సీఐ సతీష్,రూరల్ సీఐ రమేష్,అర్.ఐ నరసయ్య,లాల్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత కట్టడం శ్రీ కొండలమ్మ ఆలయం

### – జాతర సమయంలోనే పాముల రూపంలో అమ్మవార్ల దర్శనం..

### – భారీగా భక్తుల దర్శనాలు





**గార్ల, మార్చి 18 (మనం న్యూస్) :** కాకతీయుల కట్టడాలలో ఒక అద్భుత కట్టడం శ్రీ కొండలమ్మ ఆలయ నిర్మాణం. ఎక్కువుగా ఆలయంల్లో భగవంతుడు విగ్రహరూపంలో దర్శనమిస్తుంటారు. కానీ ఇక్కడ మాత్రం పాముల సర్పాల రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. ప్రతి యేటా ఉగాది పర్వదినాన ఇక్కడి ఆలయంలో.. పాముల రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న కొండలమ్మ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామం శివారులో ఈ కొండలమ్మ ఆలయం ఉంది. కాకతీయుల కాలం నాటి అద్భుత కట్టడం శ్రీ కొండలమ్మ ఆలయం. ఈ ఏడాది అమ్మవారి జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ నెల 20 నుండి 23 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఆలయం కూడా వేయి స్తంభాల గుడిని పోలి ఉంటుంది. కాకతీయుల కాలంలో ఈ ప్రాంతంలో ముగ్గురు అక్కాచెల్లెల్ల పేరుతో కొండలమ్మ చెరువు, గారమ్మ చెరువు, బాయమ్మ చెరువు అనే మూడు చెరువులతో పాటు పినిరెడ్డి గూడెంలో గుడిని నిర్మించారట..ఈ గుడిలోనే కొండలమ్మ అమ్మవారిని ప్రతిష్టించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతియేటా ఇక్కడ జాతర ఘనంగా నిర్వహిస్తుంటారు.

జాతర ప్రారంభం రోజు ఎడ్ల బండ్ల ప్రబలతో గుడి చుట్టు ప్రదర్శనలు చేస్తారు. ఉగాది రోజున ముగ్గురు అమ్మవార్లు మూడు పాముల రూపంలో దర్శనమిస్తారని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఎప్పటిలానే ఈ సారి కూడా అమ్మవారు పాముల రూపంలో భక్తులకు దర్శనమించనున్నారు.. అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తమకు మంచి జరగాలని ముడుపులు కడతారు. కోరికలు నెరవేరిన భక్తులు ముడుపులను విప్పి మొక్కులను చెల్లిస్తారు. ఈ జాతరలో మహబూబాబాద్, ఇల్లందు, ఖమ్మం, బయ్యారం, డోర్నకల్, కామేపల్లి, కారేపల్లి ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కేవలం జాతర సమయంలో మాత్రమే అమ్మవారి రూపంలో పాములు భక్తులకు కనిపించి తిరిగి ఎక్కడికి వేళతాయో ఎవరికీ తెలియదంటున్నారు భక్తులు.

# గార్లలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలి

### – గంగావత్ లక్ష్మణ్ నాయక్.



**గార్ల, మార్చి 18 (మనం న్యూస్) :** గార్ల మండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని కోరుతూ ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ కు శనివారం గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఇల్లందు బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గార్ల మండలం అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని, తెలంగాణ సాయుధ పోరాటలకు నిలయమైన గార్ల గడ్డ పోరాటాలకు అడ్డగా ఉండేదన్నారు. నాడు యువకులు, మేధావులు, కవులు కళాకారులు క్రీడాకారులను అందించిన గడ్డ నేడు యువత సరైన క్రీడా ప్రాంగణం లేక చెడు వ్యసనాలకు బానిసగా మారి వారి భావి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు కలిగి ఉండి కూడా గార్ల మండల కేంద్రంలో ఒక్క క్రీడా మైదానం కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.గార్ల ప్రజలు, మహిళలు, సీనియర్ సిటిజన్స్, వాకర్స్ అసోసియేషన్ వారికి నడక కొరకు వృద్యాపంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని, గతంలో ఇల్లెందు నియోజకవర్గ నుంచి పోటీ చేసిన ఎంతోమంది ఎమ్మెల్యే అభ్యర్థులు హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచిన అనంతరం ముఖం చాటేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి తమరు గార్ల యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రీడా మంత్రిత్వ శాఖ ద్వారా మండల కేంద్రానికి క్రీడా ప్రాంగణం మంజూరు చేయించగలరని కోరారు. భూమి లబ్బితలేని పక్షంలో స్థానిక ముత్యాలమ్మ తల్లి గుడి ప్రాంగణమునందు దక్షిణ మధ్య రైల్వేకి సంబంధించిన భూమి అందుబాటులో కలదని కావున శాసనసభ్యులు అయినటువంటి తమరు ప్రత్యామ్నాయంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గారితో మాట్లాడి మాకు ప్రత్యామ్నాయ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయగలరని ఎమ్మెల్యే హరిప్రియను కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, సర్పంచులు సక్రు నాయక్ ,మోతిలాల్, బిఆర్ఎస్ పార్టీ గార్ల పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రావుజి ,బుడిగె మురళి, రాజు యాదవ్, మండా శీను గౌడ్, లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మనం మహబూబాబాద్



# 20న చలో ఢిల్లీ ధర్నాను జయప్రదం చేయండి...

### – ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు.

**గార్ల, మార్చి 18 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరణ చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు అనేక వాగ్దానాలు చేసిందని అందులో ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయకపోవడం విచారకరమని అందుకు నిరసనగా మార్చి 20న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఎస్ కె ఎం పిలుపులో భాగంగా ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద లక్షల మందితో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు పిలుపునిచ్చారు .శనివారంనాడు గార్లమండల కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సదస్సును నిర్వహించారు .ఈ సదస్సులో సక్రు ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం చట్ట ఉపసంహరణ సందర్భంగా రైతుల గిట్టుబాటు ధర అమలు చేస్తామని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని ఉద్యమంలో చనిపోయిన రైతులందరికీ ఎక్స్ గ్రేషియాను చెల్లిస్తామని హామీ ఇచ్చిన నేటి వరకు అమలు చేయలేదని ఈ డిమాండ్ల సాధనకై మార్చి 20న జరుగు ధర్నా ప్రదర్శనకు అధిక సంఖ్యలో రైతులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ గార్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సూత్రపు మనోహర్ ,ఎం వీరభద్రం, ఎస్ మంగయ్య .పి వై ఎల్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్ ,వి సక్రు, వి చిన్న ,బి మంగీలాల్, జగన్, బి రాందాస్ ,ఎన్ కిషన్, పి వెంకటేశ్వర్లు, పి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# దుకాణాల లైసెన్స్ ఫీజులు ఇంటి పన్నులు ఆన్లైన్లో కట్టేయాలి

### – మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

**తొర్రూరు, మార్చి 18 (మనం న్యూస్) :** దుకాణా లైసెన్స్ ఫీజులు ఇంటి పన్నులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం బిల్ కలెక్టర్లు వార్డ్ ఆఫీసర్ లతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొర్రూర్ లో ఉన్నటువంటి దుకాణ దారులు తమ లైసెన్స్ ఫీజులను మీ సేవ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని లేనియెడల దుకాణాలను సీజ్ చేయబడతాయని అన్నారు. అలాగే ఇంటి పన్నులు కూడా సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరు. మా బిల్ కలెక్టర్ మీ ఇంటి ముందుకు వచ్చినప్పుడు అతనికి సహకరించి మీ ఇంటి పనులు ఆన్లైన్లో కట్టేయాలన్నారు. దుకాణ ఫీజులు కూడా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. లేనియెడల పెనాల్టీ విధించబడుతుందని అన్నారు.తమ లైసెన్సులను రెన్యువల్ విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నచో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. నేడు కూడా మా బిల్ కలెక్టర్ అందరూ అందుబాటులో ఉంటారని దయచేసి వారికి సహకరించగలరని అన్నారు. హౌస్ పర్మిషన్ ఆన్లైన్లో అప్లై చేసిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలని. ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్. చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మరిపెడ, మార్చి 18 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన గండి వెంకటేష్, కవితల కుమారుడి వివాహ మహోత్సవం ఎల్లంపేట గ్రామంలో శనివారం అంగరంగ వైభంగా జరిగింది. ఈ వివాహ వేడుకు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, డోర్నకల్ యువనేత రవిచంద్ర ముఖ్యఅతిథులుగా హాజరై వధూవరులు గండి సాయి ఐశ్వర్య లను ఆశీర్వదించారు. నిండు నూరెళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలని దీవించారు. అనంతరం పెళ్లికి హాజరైన అతిథులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆత్మీయంగా పలకరించారు. అదే విధంగా పెళ్లిలో కలిసిన తన మిత్రులను పలకరించి కుషల సమాచారం తెలుసుకున్నారు. వారివెంట సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, యల్లంపేట సర్పంచ్ తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపెల్లి రఘు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆయూబ్, బీఆర్ఎస్ నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి, వల్లూరి చెన్నారెడ్డి, మురళి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు యాకయ్య కుటుంబానికి బియ్యం అందజేత

**తొర్రూరు, మార్చి 18 (మనం న్యూస్) :** పోలెపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల యాకయ్య 10 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం దశదిన కర్మ సందర్బంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి సంస్థ ప్రతినిధి, జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పయ్యావుల ప్రవీణ్ సహకారంతో 25 కిలోల బియ్యం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కోశాధికారి షరీఫ్, సంస్థ ప్రతినిధులు కాసోజు రాజేష్, అనిల్ యాదవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### – కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ నాయక్

**మహబూబాబాద్ టౌన్, మార్చి 18 (మనం న్యూస్) :** తాత ముత్తాతల నుండి ఉన్న నా భూమిలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ ప్రమోద్ రెడ్డి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా నా ఫెన్సింగ్ ను ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అదేవిధంగా నా భూమికి రక్షణ కల్పించి నాకు న్యాయం చేయాలని మహబూబాద్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ నాయక్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్ భుక్య శ్రీనివాస్ చెందిన భూమిలో పట్టణానికి చెందిన డాక్టర్ ప్రమోద్ రెడ్డి ఆయన అనుచరులు దౌర్జన్యంగా ఆ భూమిలోని పెన్సింగ్ ధ్వంసం చేశారని అదేవిధంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు.

# అకాల రాళ్లవానకు ప్రజల గోస

### అతలాకుతలమైన ఊరు వాడ లేచి పడిన రేకుల పైకప్పులు, పంటతోపాటు పశుసంపదకు ఎంతో నష్టం

**పెద్దవంగర, మార్చి 18, (మనం న్యూస్) :** ఏ పాప పుణ్యఫలమో కానీ వరనుడు శనివారం రాత్రి సమయంలో బీభత్సాన్ని సృష్టించి నష్టాన్ని మిగిల్చాడు, శనివారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి, పెద్దవంగర, చిన్నవంగర, చిట్యాల బొమ్మకల్లు గ్రామాలలో అకాల వర్ష బీభత్సానికి అతలాకుతలమైన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అకాలంగా వడగళ్లతో కూడిన గాలి బీభత్సంగా వీస్తూ, వాన కురుస్తూ చెట్లతో పాటు ఇల్లు కూడా నేలమట్టమయ్యాయి, రేకుల ఇండ్లు అయితే రేకులు ఎక్కడో సుదూరంగా లేచి పడిపోయాయి, ఇంట్లో ఉన్నటువంటి వస్తువులతో పాటు మనుషులు కూడా తడిసి ముద్దయ్యారు, చెట్లు పడిపోవడం వలన పశుపక్షాదులు ఎన్నింటికో నష్టం జరిగిందని చెప్పవచ్చు, వడగళ్ల వానకు చెట్లు ఇండ్లపై పడిపోవడం వలన ఎంతో నష్టం వాటిల్లిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కాబట్టి ఈ అకాల వడగళ్ల వర్షానికి నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని కోరుకున్నారు.





# కుక్కల దాడిలో గేదె దూడ బలి



### – రైతు ఆవేదన

**పెద్దవంగర, మార్చి 18 (మనం న్యూస్) :** కుక్కల దాడికి బర్రెదూడ బలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది, శనివారం రోజున మండలంలోని రామచంద్రు తండాకు చెందిన పానుగోతు మంగీలాల్ కు చెందిన లేగ దూడ కుక్కల దాటికి తట్టుకోలేక అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, ఈ సందర్భంగా రైతు చనిపోయిన బర్రెదూడను చూసి ఆవేదన వ్యక్తం చేస్తూ, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా గ్రామపంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా పట్టించుకోకపోవడం వల్లనే మనుషులే కాకుండా గొర్లు, బర్లు అనే తేడా లేకుండా ప్రతి కూడా కుక్కల దాటికి హతంకావాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం చర్య తీసుకొని మరొక రైతుకు నష్టం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు, బర్రెలను మేపడం వాటి ద్వారా వచ్చే పాలతో నా కుటుంబాన్ని గడుపుకుంటున్నానని, కానీ ఇప్పుడు అదే బర్రె కుక్కల దాడిలో చనిపోవడం వలన 50 వేలు రూపాయల నష్టం వాటిల్లిందని ఈ నష్టాన్ని పూడ్చేవారు ఎవరు అని ప్రభుత్వాధికారులను ప్రశ్నించారు, నాలాంటి నష్టం మరే రైతుకు, మరే కుటుంబానికి జరగవద్దని, కుక్కలపై నియంత్రణ చర్యలను అతి త్వరలో తీసుకుంటేనే బాగుంటుందని తెలియజేశారు, ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని వేడుకున్నారు.

# మోడల్ స్కూల్లో తల్లిదండ్రుల మీటింగ్

**డోర్నకల్, మార్చి 18(మనం న్యూస్) :** డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామ శివారు మోడల్ స్కూల్ బయట ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఆకతాయిలు అల్లర్లు సృష్టిస్తున్నారని శనివారం మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన పేరెంట్స్ మీటింగ్ లో ప్రిన్సిపల్ కృష్ణ భాను దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలలో రుచికర,నాణ్యమైన భోజనం అందించాలని,పాఠశాలలో తల్లిదండ్రుల మీటింగ్ క్రమం తప్పకుండా నిర్వహించి సమాచారం ఇవ్వాలని అన్నారు.ఆకతాయిలను అరికట్టేందుకు పోలీసుల సహాయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రిన్సిపల్ కృష్ణ భాను మాట్లాడుతూ.. ఉపాధ్యాయులుగా మాకెంత బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని,పరీక్షలు సమీపిస్తున్న వేళ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పండగలు,పెళ్లిళ్లు లాంటి కార్యక్రమాలకు పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు.తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని పాఠశాలలో పిల్లలను ఎక్కువ సమయం ఉండే విధంగా చూడాలని అన్నారు.భోజనం విషయంలో రుచికరమైన భోజనం అందిస్తామని, వంటశాల గది నిర్మాణం పూర్తి చేయటానికి డోనర్స్ సహాయం అవసరమని అన్నారు.ఈ సందర్భంగా గంజాయి సేవించే విద్యార్థుల విషయం చర్చకు వచ్చింది. ఈ సమావేశంలో సాత్విక్,దామోదర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఇఫ్టూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఇల్లందు మార్చి 18 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి కోల్ ట్రాన్స్పోర్ట్ .డి. బ్లాక్ ప్రాంగణంలో శనివారం ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు కొక్కు సారంగపాణిలు ఏర్పాటు చేసిన ప్రత్యేక. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. మార్చి 25. 26. 27 తేదీలలో మంచిర్యాలలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఇల్లెందు కోల్ ట్రాన్స్పోర్ట్, డిబ్లాక్ ప్రాంగణంలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. 25న మంచిర్యాలలో భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ,26, 27 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక కాబడిన ప్రతినిధుల మహాసభ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు డి.మోహన్ రావు, నరాటి వెంకన్న నాయకులు డి.నూనేశ్వరరావు, కే.రమేష్, ఎన్.రామారావు, రేసు కృష్ణ, ఉపేందర్, సాయి, అస్తంపాషా, భాస్కర్, శ్యామ్, సలీం, విజయ్, ప్రశాంత్,నాగరాజు బాలు,భద్రం పాల్గొన్నారు.



# డిసిసిబి మహాజనసభలో పలు తీర్మానాలు ఆమోదం




**ఖమ్మం, మార్చి 18(మనం న్యూస్) :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు 122వ మహాజనసభ శనివారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో 01.04.2022 నుండి 30.09.2022 వరకు జరిగిన అర్ధ సంవత్సరపు వార్షిక నివేదిక, 2023 ఆర్థిక సంవత్సరానికి జరిగిన ఖర్చుల రేటిఫికేషన్, 2023-24 నకు అంచనా బడ్జెట్ను బ్యాంకు బైలా నిబంధనలను సవరించుట, తెలంగాణ కోఆపరేటివ్ బ్యాంకర్స్ అసోసియేషన్ ' వారిచేత జారీ చేయబడిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సర్వీస్ నిబంధనలను యధాతథముగా ఖమ్మం 1. జిల్లా బ్యాంకు యందు అమలు చేయడం తదితర విషయాలపై చర్చించారు. జిల్లా బ్యాంకునకు 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఆర్బీఐ ప్యానల్ చేత ఎంపిక కాబడిన మెస్సర్స్ రామనాథం రావు చార్టర్డ్ అకౌంటెంట్ హైదరాబాద్ వారిని స్టాట్యుటరీ ఆడిటర్స్ నియమించుకొనుటకు బ్యాంకు సీ.ఈ.ఓ అట్లూరి వీరబాబు తీర్మానాలు ప్రవేశపెట్టగా బ్యాంకు మహాజనసభ సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. బ్యాంకు పరిధిలో గల సహకార సంఘ అధ్యక్షులు డి.ఎమ్ మార్క్ ఫెడ్ వారిని ఎరువుల నాణ్యత మరియు ధరలు వేరే సంస్థల నుండి పోల్చుకుంటే సరిగా లేదని దానివలన సంఘము ఎరువుల వ్యాపార విషయములో నష్టములు చవిచూడవలసి వస్తున్నది కావున సంఘములకు సరఫరా చేయు ఎరువులు నాణ్యతగా వుండే విధముగా చర్యలు తీసుకోవలసినదిగా కోరినారు. మార్క్ ఫెడ్ డి.ఎమ్ స్పందిస్తూ సదరు విషయములను ప్రధాన కార్యాలయము దృష్టికి తీసుకు వెళ్ళుతానని తెలియచేసినారు. బూర్గంపాడు సహకార సంఘం పరిధిలోని నాలుగు (04) గ్రామాలలోని సుమారు 430 మంది రైతులు పోలవరం ప్రాజెక్ట్ క్రింద భూమిని కోల్పోయినారు. వారికి సంబంధించిన రుణములు సంఘమునకు బాకీపడి సుమారు రూ.1.50 కోట్లు వసూలు కాని బాకీల క్రింద నమోదు చేయబడి వున్నాయని, సదరు రుణముల పైన బ్యాంకు పాలకవర్గం సరైన నిర్ణయము తీసుకొని ఇట్టి బకాయి రూ.1.50 కోట్లు రాని బాకీల క్రింద రాసుకొని సంఘమును కాపాడవలసినదిగా 1. బూర్గంపాడు సంఘ ఛైర్మన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా సంఘ అధ్యక్షులు అందరు బ్యాంకు ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్యకి వినతి పత్రము అంద చేశారు. తేది.17.12.2022న తెలంగాణ ప్రభుత్వ అగ్రికల్చర్ కోఆపరేషన్ డిపార్ట్ మెంట్ జీ.ఓ.నెం.649 ప్రకారము, సంఘ అధ్యక్షులకు గౌరవ వేతనము చెల్లింపు కోసం మునుపటి ఆర్థిక సంవత్సరంలో ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల ప్రకారము ప్యాక్స్ వ్యాపార టర్నోవర్ ప్రతి సంవత్సరం జూన్ 30వ తేదీ లేదా అంతకుముందుగా సంబంధిత డి.సి.ఓల ద్వారా ధృవీకరించబడిన తదుపరి జనవరి 1, 2023 నుండి అమలు చేయబడునని, రూ.5.00 కోట్ల వరకు రూ.5000/-లు, రూ.10.00 కోట్ల వరకు రూ.7500/-లు, రూ.15,00 కోట్ల వరకు రూ.10000/-లు, రూ.25.00 కోట్ల వరకు రూ.12500/-లు, రూ.25.00 కోట్లు పైబడి టర్నోవర్ కలిగిన సంఘములకు రూ.15000/-లు సంఘ అధ్యక్షులకు గౌరవ వేతన రేట్లు నాబార్డు వారి మార్గదర్శకములకు ఎక్స్ పెండిచర్, మ్యాన్ పవర్ నామక్క కట్టుబడి సంఘములకు వర్తించునని తెలియ చేశారు. ఈ మహాసభలో వైస్ ఛైర్మన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అభివృద్ధి నిధులతో చేపట్టే పనుల ప్రతిపాదనలు సమర్పించాలి

## - జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో) :** ముఖ్యమంత్రి వాగ్దానం, ప్రత్యేక అభివృద్ధి నిధులతో చేపట్టే పనుల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ప్రత్యేక అభివృద్ధి నిధులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం వాగ్దానం, ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద జిల్లాకు ప్రభుత్వం నిధులు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. అట్టి నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించి మంజూరులు పొందా లన్నారు. మధిర మునిసిపాలిటీ కి రూ. 30 కోట్లు, మేజర్ గ్రామ పంచాయితీలు కల్లూరు, తల్లాడ, పెద్దతండా, ఏదులాపురం, నేలకొండపల్లి లకు రూ. 10 కోట్ల చొప్పున విడుదలైన నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై సమీక్షించారు. ప్రజలకు ఉపయుక్తంగా వుండే పనులు చేపట్టాలన్నారు. సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఇట్టి పనులతో ఆయా ప్రాంతాల్లో స్పష్టమైన మార్పు కనపడాలన్నారు. ఓపెన్ జిమ్ తదితర అన్ని సౌకర్యాలతో పార్కుల అభివృద్ధి, ఏబిసి కేంద్రాల ఏర్పాటు, స్వీపింగ్ యంత్రాలు సమకూర్చుకోవడం చేయాలన్నారు. స్థానిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, సిపిఓ శ్రీనివాస్, పీఆర్ ఇఇ లు చంద్రమౌళి, కెవికె. శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కాలేజీలో ముగిసిన రెండు రోజుల కార్యశాల



ఖమ్మం, మార్చి 18(మనం న్యూస్) : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో గల వ్యవస్థాపక నైపుణ్యాలను వెలికి తీసి, వాళ్ల భవిష్యత్ లో వ్యవస్థాపకులుగా మారేందుకు అధ్యాపకులకు అవసరమయిన శిక్షణ కార్యశాల శనివారం ముగిసింది. ఈడిసి, వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యశాలలో భారతీయ యువ శక్తి ట్రస్ట్ (బివైఎస్ టి ) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల మధ్య ఒక ఎంఓయూ(మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్)పై సంతకం చెయ్యడం జరిగింది. కార్యశాలలో పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికెట్ ప్రధానం జరిగింది. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలకు 'ఆంట్రప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ఇంక్యూబేషన్ హబ్' గా వ్యవహరించ నున్నదని, ఈ అవకాశాన్ని అధ్యాపకులందరు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి కోరారు. ముగింపు సభలో డా ఎన్ జనార్దన్ రెడ్డి, ఫెసిలిటేటర్,ఎమ్ ఓ ఎల్, శ్రీమతి కె. పార్వతి ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, బి వై ఎస్ టి, నవీన్ ప్రతాపనేని, సీనియర్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్, ఐ బి యం మరియు వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# చింతల రాంబాబు భౌతికకాయానికి నివాళులర్పించిన తాతా సుధాకర్



**కొణిజర్ల, మార్చి 18 (మనం న్యూస్) :** కొంజర్ల మండలం, కొనిజర్ల టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రాంబాబు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు తాతా సుధాకర్, నాయుకులు కలిసి చనిపోయిన రాంబాబు పార్థివ దేహాన్ని చివరిసారి చూసి పార్టీ జండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు తాతా సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకూ ఎన్నో ప్రజా చైతన్య కార్యక్రమాలలో పాల్గొని,ప్రజలకు ఎన్నో మంచి సేవలు అందించి తన ప్రాణం ఉన్నంత వరకు పార్టీకి విదేయాడుగా ఉన్న మంచి నాయకుడుని కోల్పోయినామని రాంబాబు మరణం తీరని లోటు అని అయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చినారు . ఈ కార్యక్రమాల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాత సుధాకర్ రావు, దుప్పటి వెంకన్న,ఆంజనేయులు, తన్నీరు వెంకట నరసయ్య, శ్రీను, కొమ్మిని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# మద్దిశెట్టి సామేలు పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## బిఎస్ఎస్ఎం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ




**ఇల్లందు, మార్చి 18 (మనం న్యూస్) :** ఇల్లందు ప్రెస్ క్లబ్లో శనివారం వి ఎస్ ఎస్ ఎం. ఇల్లందు నియోజకవర్గ అన్ని మండలాల తో పాటు గూడూరు. గుండాల. ఆళ్లపల్లి .అధ్యక్ష కార్యదర్శులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ అనగారిన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మద్దిశెట్టి సామేలు. పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.ఎస్.ఎస్.ఎం. సంస్థ లో కొంతకాలం మాతో కార్యక్రమాల్లో పాల్గొన్న వ్యక్తి చింతా వెంకన్న సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు వెన్నుపోటు దారుడుగా తయారై సంస్తలో చీడపురుగులా మారాడు, విషయం సంస్థ వ్యవస్థాపకులకి విషయం తెలుసుకొని వెంకన్న నివాస పరిసర గ్రామాలలో అతనిపై ఉన్న అభియోగాలను పరిశీలించిన సంస్థ అధ్యక్షులు గత రెండు సంవత్సరాల క్రితం సంఘ కార్యక్రమాల నుండి దూరం పెట్టారు. రెండు సంవత్సరాల తరువాత రానున్న ఎన్నికలలో సంస్థకు వెన్నుపోటు పొడవడానికి కుటీల రాజకీయ నాయకులకు తొత్తుగా మారి ప్రలోభాలకు గురై బి.ఎస్.ఎస్.ఎం. అధ్యక్షుడు మద్దిశెట్టి సామేలుపై తప్పుడు ప్రచారాలను పేపర్ ప్రకటనలు చేయడం జరుగుతుంది. మీరు చెప్పేది నిజమే అయితే సాక్షాలతో కోర్టుకు రండి నిజానిజాలు తేల్చుకుందాం బహిరంగంగా నిజానిజాలకు తావిద్దాం. ప్రలోభాలకు గురై సంస్థ అధినేత మద్దిశెట్టిపై అభియోగాలు చేస్తే చట్టపరమైన చర్యలు చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని హెచ్చరించారు. గతంలో ఇలా జరిగితే హై కోర్టు నీ ఆశ్రయించడం జరిగింది. గౌరవ హై కోర్టు 18 మందికి నోటీసులు జారీ చేయడం జరిగింది. అదే విధంగా గతంలో తెలంగాణ డీజీపి కి, మానవ హక్కుల కమిషన్ కి, లోకాయుక్త కోర్టులో, హై కోర్టు లో ఫిర్యాదు చేయడం జరిగింది. మా ఆర్గనైజేషన్ ఎదుగుదల ఓర్వలేక కావాలని ఆరోపణలుచేస్తున్నారని, ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారాలు చేస్తే పరిణామాలు తీవ్రంగాఉంటాయనిహెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎస్ ఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వర్స వెంకన్న, జిల్లా అధ్యక్షురాలు ఈసం నాగలక్ష్మి, సుజాత, కిన్నెర రామకృష్ణ, సురే సీతారాములు, సుర్ణపాక రాందొర, కుమార స్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వ హరిహర పీఠంలో పంచాంగ ఆవిష్కరణ

**- ప్రముఖ పంచాంగ కర్త పెద్దింటి సూర్యనారాయణ మూర్తి**

**- ఆవిష్కరించిన , గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, సత్తుపల్లి ఎంపీపీ**

**సత్తుపల్లి, మార్చి 18 (మనం న్యూస్) :** మండల పరిధిలోని గంగారంలో గల శ్రీ మహా కాలభైరవ పీఠం,శ్రీ విశ్వహరి పీఠం ట్రస్ట్ లో ప్రముఖ సిద్ధాంతకర్త, దైవజ్ఞ రత్న బిరుదంకితులు, పంచాంగ కర్త శ్రీ పెద్దింటి సూర్యనారాయణమూర్తి చే రూపొందించిన దృక్సిద్ధాంత గంటల పంచాంగమును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్రావు, మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ ల చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాంగ కర్త పెద్దింటి సూర్యనారాయణమూర్తి అతిధులను శాలువాతో సన్మానించి, సత్కరించారు.....